ప్రజాశక్తి

గురువారం 13 జులై 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంటే..

- వైసిపి నుంచి ఆయనే పోటీ చేస్తారు..
- మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వెల్లడి
- రాజకీయాల్లో తీవ్ర చర్చకు తావిచ్చిన 'ప్రజాశక్తి' కథనం

మాగుంట శ్రీనివాసులరెడ్డితో బాలినేని (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వచ్చే ఎన్నికల్లో వైసిపి తరపున ఒంగోలు పార్లమెంటు నుంచి ప్రస్తుత ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డే పోటీ చేస్తారని, ఆయనే వైసిపి అభ్యర్థిగా బరిలో ఉంటారని వైసిపి సీనియర్ నేత, ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఈ విషయంలో ఎటువంటి మార్పూ ఉండబోదన్నారు. బుధవారం నాడు 'ప్రజాశక్తి'లో వచ్చిన 'ఒంగోలు పార్లమెంటుకు వైసిపి అభ్యర్థిగా వైవి తనయుడు?' అనే కథనం పార్టీలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. వైసిపి సోషల్ మీడియా లోనూ హల్‌చల్ చేసింది. దీనిపై పార్టీ నేతల మధ్య ఉత్కంఠ చర్చ సాగింది. అటు మాగుంట అభిమానుల్లోనూ చర్చ నడిచింది. ఈ వ్యవహారం అమెరికాలో ఉన్న మాజీ మంత్రి బాలినేని దృష్టికి ఆయన అనుచరుల ద్వారా వెళ్లింది. కథనాన్ని చూసిన ఆయన అమెరికా నుంచి 'ప్రజాశక్తి'తో ఫోన్‌లో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఎప్పటిలాగే మాగుంట పార్లమెంటుకు, తాను అసెంబ్లీకి ఒంగోలు నుంచి పోటీ చేయడం ఖాయమన్నారు. ఇందులో ఎటువంటి మార్పూ ఉండదన్నారు. సిఎం జగన్ కూడా ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి విషయంలో కొత్త ఆలోచన చేయబోరన్నారు. జిల్లాలో గత ఎన్నికల్లో మాదిరిగా ఎక్కువ స్థానాలు గెలుచుకోవాలంటే మంచి అభ్యర్థులను పోటీలో పెట్టుకోవడం చాలా అవసరమన్నారు. సిఎంతో జిల్లాలో పార్టీ పరిస్థితులు, అన్ని విషయాలు ఇప్పటికే చర్చించామన్నారు.

ఆర్థిక సంక్షోభంలో పంచాయతీలు

- కేంద్రం ఇచ్చిన నిధులను లాగేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం
- వాలంటీర్లు.. సచివాలయ సిబ్బందితోనూ సమన్వయలోపం
- పంచాయతీల్లో గెలిచినా ఏమీ చేయలేని స్థితిలో సర్పంచులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

గ్రామ పంచాయతీల నిర్వీర్యం ఇప్పుడు చర్చలోకి వచ్చింది. సర్పంచులు తమ పరిస్థితి ఏమిటంటూ ఇప్పుడు ఆందోళనలో ఉన్నారు. పంచాయతీల్లో ఆర్థిక పరిస్థితులు, పాలనా వ్యవహారాలపై ఇప్పుడు చర్చ నడుస్తోంది. సర్పంచుల సంఘం కూడా పలు రూపాల్లో చర్చా వేదికలు ఏర్పాటు చేస్తోంది. అన్ని రాజకీయపార్టీలు తమ అభిప్రాయాలను స్పష్టంగా చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్లనే ఇప్పుడు పంచాయతీలు ఆర్థిక సంక్షోభంలో పడ్డాయనే ఏకాభిప్రాయం వినిపిస్తోంది. సర్పంచులే రాష్ట్ర ప్రభుత్వ విధానాలపైనే పలు రూపాల్లో ఆందోళనలు చేస్తున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక వెంటనే పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. అధిక శాతం పంచాయతీలు వైసిపికే దక్కాయి. గెలిచామనే సంతోషం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. గెలిచిన కొత్తల్లో సర్పంచులు ఉత్సాహంగా రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షల వరకూ సొంత డబ్బులు పెట్టి పనులు చేశారు. నిధులు వస్తే బిల్లులు తీసుకోవచ్చనే ఆశపడ్డారు. నెలలు గడిచాయి. ఏడాది.. రెండేళ్ళు..ఇప్పుడు నాలుగేళ్లు గడిచినా ఫలితం లేదు. సర్పంచులకు పైసా రాలేదు. చేసిన పనులు తాలూకు బిల్లుల కోసం ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్నారు. వచ్చిన నిధులను రాష్ట్రప్రభుత్వం లాగేసుకుంది. ఇప్పుడు పంచాయతీల ఖజానాలు ఖాళీగానే ఉన్నాయి. ఏ పనులూ చేయడం లేదు. పారిశుధ్యం పనులు కూడా లేవు. కాలువల్లో పూడికలు తీసే పరిస్థితి లేదు. కొత్తగా మురుగుకాలువలు కట్టే పరిస్థితి లేదు. బ్లీచింగ్ పౌడర్‌కూ నిధుల్లేవు. అన్ని పంచాయతీలు ఆర్థిక సంక్షోభంలోనే ఉన్నాయి. కొందరు సర్పంచులు చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక అల్లాడిపోతున్నారు. దర్శి మండలంలో ఓ మహిళా సర్పంచి ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. అందరి పరిస్థితీ ఇదే. ఎందుకు పోటీ చేశాం? ఎందుకు గెలిచామనే భావనలో ఉన్నారు. జిల్లాలో 729 పంచాయతీలున్నాయి. 2021 నెంబరుకు ముందు వీటి ఖాతాల్లో 14వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ.25 కోట్ల వరకూ ఉన్నాయి. తర్వాత 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.130 కోట్లు జమయ్యాయి. వీటితో చేసిన పనులకు బిల్లులు తీసుకుందామనుకున్న సర్పంచులు, కాంట్రాక్టర్లకు నిరాశే మిగిలింది. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం సిఎఫ్‌ఎంఎస్ ద్వారా రూ.70 కోట్లు లాగేసుకుంది. సంక్షేమ పథకాలకు, ▶ 2లో

బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు

ఆర్టీసీ తరపున రూ.5 లక్షల ఆర్థిక సాయం

ఎండీ ద్వారకా తిరుమలరావు

8లో ▲

మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

బస్సు ప్రమాదానికి దిమ్మే కారణం..?

ఉన్నతాధికారుల ఆదేశాలతో పగలగొట్టిన అధికారులు

మంగళవారం దిమ్మెను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్ (ఫైల్)

ప్రజాశక్తి-దరిశి

ఆర్టీసీ బస్సులో సాగర్ కాలువలో పడి ఏడుగురు మృతి చెందడానికి బ్రిడ్జిపై ఉన్న దిమ్మే కారణంగా తెలుస్తోంది. దర్శిలోని సాగర్ కాలువలో ఒంగోలు డిపోకు చెందిన ఇంద్ర ఆర్‌టిసి బస్సు పడి సోమవారం రాత్రి ఏడుగురు మృతి చెందిన ఘటన విదితమే.. ఈ ఘటనకు ప్రధానంగా సాగర్ కాలువ పై బ్రిడ్జిపై ఎన్ఎస్‌పి పైపులైన్లు మీద దిమ్మె అడుగు బయటకు ఉండటమే కారణమంటున్నారు. డ్రైవర్ ఎదురుగా వస్తున్న బస్సును తప్పించబోయి బస్సును దిమ్మెపై ఎక్కించాడు. దీంతో బస్సు వెంటనే ప్రవర్ ప్రాజెక్ట్ కాలువలో పడిపోయింది. కలెక్టర్, ఎస్‌పి, ఆర్‌టిసి ఉన్నతాధికారులు ఘటనాస్థలాన్ని పరిశీలించి.. దిమ్మె కట్టేటప్పుడు అడుగు రోడ్డు మీదకు కట్టారని దానిని తొలగించాలని ఆదేశించారు. ఆర్&బి అధికారులు వెంటనే మంగళవారం సాయంత్రానికి ఆ దిమ్మెను పగలగొట్టారు. ఆ దిమ్మెను ముందుగా తొలగించినట్లయితే ఈ ప్రమాదం జరిగేది కాదని అధికారులు, ప్రజలు చర్చించుకుంటున్నారు. దీనిపై ఆర్&బి ఎఇ రఫీని వివరణ కోరగా 30 సంవత్సరాల క్రితం ఎన్ఎపి అధికారులు ఆ లైన్ వేశారన్నారు. ప్రస్తుతం ఆ లైను ద్వారా నీళ్లు కూడా పోవడం లేదని అధికారులు చెప్పారని, దీంతో ఆ దిమ్మెను పగలగొట్టించామన్నారు. ఆ పైపులైన్ గతంలో కనిగిరికి వేశారని కనిగిరికి ప్రస్తుతం రామతీర్థం నుండి నీరు ఇస్తున్నారన్నారు. ఈ పైపులైనుకు ఎదురుగా ఎడమవైపు పొదిలికి తాగు నీటి కోసం వెళ్లే పైపులైను వేసి తాగు నీరు ఇస్తున్నారని ప్రస్తుతం ఈ లైను పని చేయడం లేదన్నారు. దీనిని మరియు ముసి బ్రిడ్జి మీద ఉన్న పైపులైన్లు తీసివేస్తామని తెలిపారు.

దిమ్మెను పగలగొట్టిన దృశ్యం

తీరంలో సాగర్ కవాచ్

రెండు రోజుల పాటు భద్రత పరిశీలన

తీరం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఆంధ్ర రాష్ట్ర సముద్రతీర భద్రతను పరీక్షించడానికి, ఉగ్రవాద దాడి జరిగినప్పుడు పోలీసుల సంసిద్ధతను అంచనా వేయడానికి కోస్టల్ గార్డ్, మెరైన్ పోలీసులు, వివిధ జిల్లాల పోలీసులు సంయుక్తంగా రెండు రోజుల పాటు 'సాగర్ కవాచ్' పేరుతో తీర ప్రాంత భద్రతా కార్యక్రమాన్ని రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా సముద్రతీరం వెంబడి 200 మందికి పైగా పోలీస్ సిబ్బంది, అధికారులు, మెరైన్ పోలీసులతో జిల్లా పోలీస్ అధికారులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. తీరప్రాంతంలో ఉగ్రవాద కదలికలకు సంబంధించిన సమాచారం సేకరించడానికి, చొరబాట్లను అడ్డుకోవడానికి, ఏదైనా విధ్వంసక పదార్థాలను గుర్తించడానికి, మరియు చొరబాటుదారులను విచారించడానికి పోలీస్ బందాలను వివిధ దశలలో నియమించారు. పోలీసు బృందాలు ఈ కార్యక్రమంలో భాగంగా రైల్వేస్టేషన్లు, బస్టాండ్ మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో పటిష్ట బందోబస్తును నిర్వహిస్తూ వాహన తనిఖీలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ నెల 12, 13 తేదీలలో రెండు రోజుల పాటు జరిగే 'సాగర్ కవాచ్' అనే తీర భద్రతా కార్యక్రమంలో మెరైన్ మరియు జిల్లా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ, ఉగ్రవాదులుగా వ్యవహరించే 'రెడ్ టీం' జిల్లా తీర ప్రాంతంలో చొరబడటానికి ప్రయత్నిస్తే సమర్థవంతంగా అడ్డుకోవాలన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో విచారణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పుల్లలచెరువు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ కంచర్ల నాగార్జున గౌడ్, నాయుడుపాలెం హెల్త్ సబ్ సెంటర్ ఎఎన్ఎం ఆంబోతు దేవికాబాయి మధ్య నెలకొన్న వివాదం, అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు త్రీమెన్ కమిటీ బందం బుధవారం విచారణ చేపట్టింది. అందులో భాగంగా సిబ్బందితో విడివిడిగా మాట్లాడి పలు వివరాలు సేకరించారు. తాము సేకరించిన వివరాలను రాష్ట్ర అధికారులకు, ఆరోగ్య శాఖ కమిషనర్‌కు అందజేస్తామని కమిటీ సభ్యులు జిల్లా డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ మాధవి లత, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు డాక్టర్ నిర్మల, డాక్టర్ చిత్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విచారణ నిర్వహిస్తున్న అధికారులు

మురుగు నీటిని తలపిస్తున్న సాగర్ జలాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నడిగడ్డ మంచినీటి పథకం నుంచి యర్రగొండపాలెం పట్టణానికి సరఫరా చేసే సాగర్ జలాలు మురుగు నీటిని తలపిస్తున్నాయి. గత్యంతరం లేక ప్రజలు వాటినే వినియోగిస్తున్నారు. కొందరు తాగేందుకు మినరల్ వాటర్‌ను వినియోగిస్తున్నారు. పేదలు మాత్రం సాగర్ నీటినే తాగుతున్నారు. ఈ నీటిని తాగడం వల్ల వాంతులు, విరేచనాలు, మలేరియా ఇతర వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ నీటిని విని యోగిస్తు వారు చర్మ వ్యాధులతో బాధ పడుతున్నారు. మురుగు నీటిని సరఫరా చేస్తున్నా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు పట్టించు కోకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిశుభ్రమైన సాగర్ నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఒంగోలు సబర్బన్ : ఆంధ్రప్రదేశ్ విలేజ్ మరియు వార్డు సచివాలయాల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నాడు. రాష్ట్ర అధ్యక్షుడిగా షేక్ మహబూబ్ బాషా, జనరల్ సెక్రెటరీగా పులిబండ్ల నరసింహారావు, ట్రెజరర్‌గా విస్సా నాగ చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్స్‌గా వైఎస్.రెడ్డి చప్పరం వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలిగా మల్లెల విజయలక్ష్మి, జనరల్ సెక్రెటరీగా దర్శి సుస్మిత, లీగల్ అడ్వైజర్‌గా సురేష్ బెత ఎన్నికయ్యారు.

ఈ క్రాప్ నమోదు పరిశీలన

కొమరోలు : ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ క్రాపు నమోదు చేయించుకోవాలని ఎఒ రాజశ్రీ తెలిపారు. మండల పరిధిలోని రాజుపాలెం, సూరవారిపల్లి, రెడ్డిచర్ల, అల్లీనగరం గ్రామాల్లో పంట నమోదు బుధవారం పంట నమోదు ప్రక్రియ నిర్వహించారు. ఈ ప్రక్రియను గిద్దలూరు వ్యవసాయ సహాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ పరిశీలించారు.

పబ్లిక్ నోటీసు

ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, మల్లవరప్పాడు గ్రామ నివాసి గడ్డం కోటయ్య గారి కుమారుడు గడ్డం శ్రీనివాసరావు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింట్ తండ్రి గారైన గడ్డం కోటయ్య తండ్రి రాఘవులు గారికి పూర్వీకుల ద్వారా సంక్రమించబడి, నా క్లయింట్ పేరు మీద ఒకసెటిల్మెంట్ దస్తావేదును వ్రాయించి ఒంగోలు సబ్ రిజిష్టర్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన దస్తావేదు నెంబరు 7973/2023 ద్వారా నా క్లయింట్‌కి సంక్రమించబడి తదాదా నా క్లయింట్ సంపూర్ణ హక్కు భుక్తములు కలిగియున్నారని మరియు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని "కెన్‌ఫిన్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్" ఒంగోలు వారి వద్ద తనఖా ఉంచి ఋణం తీసుకొనుచున్నారు. కావున ఎవరికైనను సదరు ఆస్థి గురించి గాని, హక్కుల గురించి గాని అభ్యన్తరాలు వున్న యెడల లిఖితపూర్వకంగా తగిన దస్తావేదులతో ఈ నోటీసు ప్రకటించి (ఏడు) దినముల లోపు, ఈ క్రింది సంతకం దారుని సంప్రదించగలరు. లేనియెడల ఎవ్వరికి ఏవిధమైన అభ్యన్తరాలు గాని, హక్కులు గాని లేవని భావించి మా క్లయింట్ దిగువ షెడ్యూల్ ఆస్థిపై ఋణము తీసుకొనగలరు. గడువు తరువాత వచ్చు అభ్యన్తరాలును మా క్లయింట్ గాని రుణదాతను కానీ సిద్దపరచజాలవని యావన్మందికి తెలియజేయటమైనది. షెడ్యూల్: ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, టంగుటూరు మండలం, మల్లవరప్పాడు గ్రామ సర్వే నెంబరు 53, విస్తీర్ణం 186.11 చ.గ. ఖాళీస్థలంకు హద్దులు: తూర్పు: రాయపాటి బ్రహ్మ గారి ఆస్థి, పడమర: ఘట్టమనేని సుశీల గారి ఆస్థి, ఉత్తరం: పంచాయతీ రోడ్, దక్షిణం: మొలకలపల్లి వెంకటేశ్వర్లు గారి ఆస్థి. ఈ హద్దులలో 1867.11 చ.గ. లేదా 1674.99 చ.అ.గా గల ఖాళీ స్థలమునకు సంబంధించి యావత్తు ఈసెమెంట్ హక్కులతో సహా.

శిఖాకొల్లి రమేష్, న్యాయవాది,
ఎ-బ్లాక్, 4వ ఫ్లోర్, షాప్ నెం. 5(ఎ) గుప్తాస్ స్క్వైర్, 60 ఫీట్స్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఫోన్: 99491 36259

పబ్లిక్ నోటీసు

బాపట్ల జిల్లా, కొరిశపాడ మండలం, బొడ్డువానిపాలెం శివారు, తిమ్మన్నపాలెం గ్రామ నివాసి కన్నెల్లి ఆంజనేయులు గారి కుమారుడు కన్నెల్లి రవితేజ ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింట్ గారి తండ్రి కన్నెల్లి వెంకయ్యగారి కుమారుడు అయిన ఆంజనేయులు గారికి పూర్వీకుల ద్వారా సంక్రమించబడి, నా క్లయింట్ పేరు మీద ఒక సెటిల్మెంట్ దస్తావేదును వ్రాయించి అద్దంకి సబ్ రిజిష్టర్ వారి ఆఫీస్‌లో రిజిష్టర్ కాబడిన దస్తావేదు నెంబరు 3586/2022 ద్వారా నా క్లయింట్‌కి సంక్రమించబడి తదాదా నా క్లయింట్ సంపూర్ణ హక్కు భుక్తములు కలిగియున్నారని మరియు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని "కెన్‌ఫిన్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్" ఒంగోలు వారి వద్ద తనఖా ఉంచి ఋణం తీసుకొనుచున్నారు. కావున ఎవరికైనను సదరు ఆస్థి గురించి గాని, హక్కుల గురించి గాని అభ్యన్తరాలు వున్న యెడల లిఖితపూర్వకంగా తగిన దస్తావేదులతో ఈ నోటీసు ప్రకటించి (ఏడు) దినముల లోపు, ఈ క్రింది సంతకం దారుని సంప్రదించగలరు. లేనియెడల ఎవ్వరికి ఏవిధమైన అభ్యన్తరాలు గాని, హక్కులు గాని లేవని భావించి మా క్లయింట్ దిగువ షెడ్యూల్ ఆస్థిపై ఋణము తీసుకొనగలరు. గడువు తరువాత వచ్చు అభ్యన్తరాలును మా క్లయింట్ గాని రుణదాతను కానీ సిద్దపరచజాలవని యావన్మందికి తెలియజేయటమైనది. షెడ్యూల్: బాపట్ల జిల్లా అద్దంకి సబ్ రిజిష్టర్ ఆఫీస్‌లో చేరిన, కొరిశపాడు మండలం, తిమ్మన్నపాలెం గ్రామపంచాయతీలోని బొడ్డువానిపాలెం శివారు, తిమ్మన్నపాలెం గ్రామ సర్వేనెం. 462, విస్తీర్ణం: 145.2 చ.గ. కాళీస్థలంకు హద్దులు: తూర్పు: బజారు, పడమర: వల్లూరి సుబ్బారావుగారి ఇల్లు, ఉత్తరం: బండపల్లి చైతన్యగారి ఆస్థి, దక్షిణం: కన్నెల్లి అంకమరావుగారి ఇల్లు. ఈ హద్దులలో 145.2 చ.గ. లేదా 1306.80 చ.అ.గా గల ఖాళీ స్థలమునకు సంబంధించి యావత్తు హక్కులతో సహా.

శిఖాకొల్లి రమేష్, న్యాయవాది,
ఎ-బ్లాక్, 4వ ఫ్లోర్, షాప్ నెం. 5(ఎ) గుప్తాస్ స్క్వైర్, 60 ఫీట్స్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఫోన్: 99491 36259

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్ నెం.181/2019

ముచ్చెర్ల సత్యనారాయణ,తండ్రి: వెంకటసుబ్బయ్య, వయస్సు: 32సం॥లు వ్యాపారం, డోర్.నెం.5-75, బేస్తవారిపేట గ్రామం& మండలం,ప్రకాశంజిల్లా. .... వాది

వర్సెస్

మొఘల్ బాజిబేగ్, తండ్రి: హుస్సేన్‌బేగ్, వయస్సు: 28సం॥లు, ముస్లిం, ఆర్/ఓ.ఇస్లాంపేట, బేస్తవారిపేట గ్రామం & మండలం,ప్రకాశం జిల్లా .... ప్రతివాది

పై నెంబరు దావాలోని వాది దావా బాకీ రాగోరి ప్రతివాది అయిన మీపైన దావా దాఖలు చేసియున్నారు. శ్రీ కోర్టు వారు మీరు హాజరగుటకు వాయిదా తేది:14-07-2023. ఆరోజు ఉదయం 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మాణం చేయుదరని తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతిన //

ఇట్లు
గిద్దలూరు — భూపని వెంకటేశ్వరరావు
తేది: 12-07-2023 — ఎం.ఎ.బి.ఎల్
వాది తరపు అడ్వకేటు, గిద్దలూరు.
సెల్ నెం.9866008671

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE,
Arbitration Claim Petition No.03/ 2021
M/s. Shri Ram Chits (P) Limited,
Markapur Branch ... Disputant
Vs
Dwarasila Konda Reddy
& Others ... Opponents

Notice

To,
1st Opponent : **Dwarasila Konda Reddy,** S/o. **Mutyala Reddy,** C/o. Swathi Auto Mobiles, Kandukur Road, Pamur Post and Mandal, Prakasam Dist- 523108.
2nd Opponent: **Vanukuri Ravindra Reddy,** S/o **Chinna kasi reddy,** R/o H.No.1-79 Ramalayam Street Chennareddy palli Village, Tarlupadu Mandal, Prakasam Dist-523332.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 2,92,898 /- (Rupees Two Lakhs Ninty Two thousand Eight hundred and Ninety Eight only) against you and you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) inperson on the date **25/07/2023** at O/o Deputy Registrar of Chits, Ongole, **10.30** A.M. in the forenoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS, ONGOLE, PRAKASAM DIST.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE,
Arbitration Claim Petition No.02/ 2021
M/s. Shri Ram Chits (P) Limited,
Markapur Branch ... Disputant
Vs
Dwarasila Konda Reddy
& Others ... Opponents

Notice

To,
1st Opponent : **Dwarasila Konda Reddy,** S/o. **Mutyala Reddy,** R/o. D.No.1-215, Thurpu Street , Pamur Post and Mandal, Prakasam Dist- 523108.
2nd Opponent : **Vanukuri Ravindra Reddy,** S/o **Chinna kasi reddy,** R/o H.No. 1-79 Ramalayam Street Chennareddy palli Village,Tarlupadu Mandal, Prakasam Dist-523332.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.3,17,743 /- (Rupees Three Lakhs Seventeen thousand Seven hundred and Fourty Three only) against you and you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) inperson on the date **25/07/2023** at O/o Deputy Registrar of Chits, Ongole, **10.30** A.M. in the forenoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS, ONGOLE, PRAKASAM DIST.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE,
Arbitration Claim Petition No.48/ 2021
M/s. Shri Ram Chits (P) Limited,
Markapur Branch ... Disputant
Vs
Boreddy Venkata Reddy
& Others ... Opponents

Notice

To,
2nd Opponent : **Ravuri Kasi Ranga Sudhakara Rao,** S/o **Somaiah,** H.No.19-63 Ramalayam Street, Cumbum (Post), Prakasam Dist-523333.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.6,11,530 /- (Rupees Six Lakhs Eleven thousand Five hundred and Thirty only) against you and you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) inperson on the date **25/07/2023** at O/o Deputy Registrar of Chits, Ongole, **10.30** A.M. in the forenoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS, ONGOLE, PRAKASAM DIST.

మహారాజ శ్రీ కర్నూలు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.75/2023

యన్.తులసమ్మ. ...వాది

-వర్సెస్-

యం.తులసమ్మ వగైరా. ...ప్రతివాదులు

1వ ప్రతివాదికి దావా సమన్సు

యం.తులసమ్మ భర్త యం.కుళాయప్ప,
ఇంటి.నెం.21-30,సంతుపేట,ప్రకాశం జిల్లా

పై నెంబరు దావాలో వాది, దావా షెడ్యూలు ఆస్తిపైన వాది యొక్క హక్కును నిర్ధారణ చేయమని మరియు దావా షెడ్యూలు దాఖాలా ఆస్తిలో ప్రతివాదులుగానీ వారి తరుపున ముష్యులుగానీ ప్రవేశించకుండా కాన్యుక్యూషన్ పర్మినెంటు ఇన్‌జంక్షన్ ఇప్పించమని వాది యొక్క హక్కుకు భంగం కలిగించకుండా మరియు దావా ఖర్చులు ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేసినది. ఇందులో 1వ ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 27-7-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు :
కర్నూలు జిల్లా కర్నూలు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా,
దిన్నేదేవరపాడు గ్రామ పంచాయతీ,
సర్వే.నెం.10/2,ప్లాటు నెం.33.
తూర్పు : ప్లాటు నెం. 34
పడమర : ప్లాటు నెం. 32
ఉత్తరం : ప్లాటు నెం. 30 అ.రోడ్డు,
దక్షిణం :ప్లాటు నెం.40.
తూర్పు- పడమర :40 అడుగులు,
ఉత్తర-దక్షిణం: 60 అడుగులు.
మొత్తం విస్తీర్ణం :2400 చ.అడుగులు.
మార్కెటు విలువ :రూ.4,79,988/-

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 27-7-2023

యన్.వెంకట్రావు,
బి.అనిల్‌కుమార్,
వాది పరం న్యాయవాదుల,
కర్నూలు.

పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్ : 163/2019

దుదారి రవికుమార్ ...... వాది

వర్సెస్

దద్దం చంద్రప్రసాద్ .....ప్రతివాది

ప్రతివాది చిరునామా:-
ప్రతివాది/దద్దం చంద్ర ప్రసాద్ తండ్రి దద్దం బాలయ్య,వయస్సు సుమారు 40సం॥లు, హిందూ, బిజినెస్, నివాసరము: డి.ఆర్.ఆర్ అపార్ట్మెంట్స్ దగ్గర, గిద్దలూరు టౌన్& మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో దావా దాఖలు చేసినందున సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా తేది: 18-07-2023వ తేది యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్ష మందు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు — శ్రీ షేక్.యాసిన్‌బాషా
తేది:12.07.2023 — వాది తరుపు అడ్వకేట్
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.9346513649

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE,
Arbitration Claim Petition No.110/ 2022
M/s. Shri Ram Chits (P) Limited,
Ongole-I Branch ... Disputant
Vs
Dasari Smitha
& Others ... Opponents

Notice

To,
Opp-3). **Kommunuri Devadanam,** S/o. **Nagaiah,** Aged about 52 years, Hindu,Working as Record Asst, O/o.Social Welfare Office, Pragathi Bhavan,Ongole.

Where as the above named disputant has instituted a claim for Recovery of Rs. 3,37,221/- (Rupees Three lakhs thirty seven thousand two hundred and twenty one only) against you, you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 25-07-2023 at O/o Deputy Registrar Of Chits, Ongole ,10.30 A.M. in the forenoon, to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS, ONGOLE, PRAKASAM DIST.

పురపాలక సంఘము - చీరాల

ఇ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు నెం. 4/2023-24/JTO — **తేది.12.07.2023**

పనుల సంఖ్య : **27** — విలువ రూ.**104.55** లక్షలు

1. ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ లో బిడ్ డాక్యుమెంట్లు లభ్యత ది.14-07-2023 ఉదయం గం. 10.30 నుండి ది.21-07-2023 ఉదయం గం. 11.00 వరకు (1 నుండి 17 పనులకు)
ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ లో బిడ్ డాక్యుమెంట్లు లభ్యత ది. 14-07-2023 ఉదయం గం.10.30 నుండి ది.28-07-2023 ఉదయం గం.11.00 వరకు (18 నుండి 27 పనులకు)
2. బిడ్ డాక్యుమెంట్లు స్వీకరించు ఆఖరి తేది.21-07-2023 సాయంత్రం గం. 4.00 వరకు మరియు తెరచు తేది.21-07-2023 సాయంత్రం గం. 4.30 కు (1 నుండి 17 పనులకు)
బిడ్ డాక్యుమెంట్లు స్వీకరించు ఆఖరి తేది. 28-07-2023 సాయంత్రం గం. 4.00 వరకు మరియు తెరచు తేది.28-07-2023 సాయంత్రం గం. 4.30 కు (18 నుండి 27 పనులకు)

కమీషనరు, చీరాల మునిసిపాలిటి, చీరాల — ఫోన్ నెంబరు: 9849906605

తదుపరి వివరముల కొరకు www.apeprocuremen.gov.in నుండి పొందగలరు.

ఇట్లు
సం// కమీషనరు,
పురపాలక సంఘము చీరాల

పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీ దహనం

ప్రజాశక్తి-చీరాల

వాలంటీర్ వ్యవస్థపై అనుచితంగా మాట్లాడిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వెంటనే వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆయన బొమ్మతో కూడిన ఫ్లెక్సీని స్థానిక గడియార స్తంభాల సెంటర్లో దహనం చేశారు. వాలంటీర్లను ఉద్దేశించి పవన్ కల్యాణ్ మాట్లాడిన మాటలను వెనక్కితీసుకుని, క్షమాపణ చెప్పాలని పలువురు వాలంటీర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయం నుంచి ప్రదర్శనగా వచ్చి గడియారస్తంభం కూడలి వద్దకు చేరుకున్నారు. అక్కడ మానవహారంగా ఏర్పడి నినాదాలు చేసి పవన్ కల్యాణ్ ఫ్లెక్సీని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జి ప్రభాకర్, గ్రంధి సురేష్, కిరణ్, వినోద్, వి లక్ష్మి, శైలజ తదితరులు మాట్లాడారు. పవన్ కల్యాణ్ వాలంటీర్లందరికీ క్షమాపణ చెప్పాలని అన్నారు. సురేష్ మనోజ్, ప్రభు, తేజ, పవన్, 3 వార్డులోని వాలంటీరు పాల్గొన్నారు.

కారు అద్దాలు పగలగొట్టి.. డబ్బు దోచేసి..

రూ.2.14 లక్షల అపహరణ ● గతంలోనూ ఇలాంటి ఘటన

ప్రజాశక్తి-సింగరాయకొండ

కారు అద్దాలు పగులగొట్టి అందులో ఉన్న నగదును దోచుకుపోయిన సంఘటన సింగరాయకొండ మండలం కనుమల్ల సచివాలయం వద్ద జరిగింది. సింగరాయకొండకు చెందిన నల్లావుల రవికుమార్ అనే వ్యక్తి ఇంటి వద్ద నుంచి ఐదు లక్షల రూపాయలు తీసుకొని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో రూ.3 లక్షల రూపాయలు జమ చేశారు. మిగతా రూ.2 లక్షల రూపాయలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్దకు వెళ్లి అక్కడ పని చూసుకొని కనుమల్ల సచివాలయం వద్దకు వెళ్లారు. కార్యాలయంలో కార్యదర్శితో పని ఉండడంతో కారుకు తాళాలు వేసుకొని వెళ్లి ఆ పని చూసుకొని తిరిగి వచ్చేలోపే కారు అద్దాలు పగలగొట్టి కారులో ఉన్న రెండు లక్షలా 14 వేల రూపాయలను అపహరించారు. ఈ విషయంపై రవికుమార్ వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ టి శ్రీరామ్ కనుమల్ల సచివాలయం వద్దకు వెళ్లి కారును పరిశీలించారు. ఎలా జరిగిందని రవికుమార్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఘటనే గత నెలలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద జరిగింది. సీసాల వ్యాపారి శ్రీకాంత్ అనే వ్యక్తి బ్యాంకు నుంచి డబ్బులు తీసుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద కారులో ఉంచుకొని కార్యాలయంలోకి వెళ్లి వచ్చేలోపే డబ్బులు మాయమయ్యాయి. అయితే ఇలాంటి కేటుగాళ్లు బ్యాంకులు వద్ద ఉండి కార్లను ఫాలో అవుతూ నగదు దోచుకుపోతున్నారు. సింగరాయకొండలో ఉన్న సీసీ కెమెరాలు కూడా పూర్తి స్థాయిలో పని చేయకపోవడంతో దొంగల పని సులువైంది.

కారును పరిశీలిస్తున్న ఎస్ఐ శ్రీరామ్

చెక్ బౌన్స్ కేసులో ఏడాది జైలు

ప్రజాశక్తి-కనిగిరి

ఒంగోలుకు చెందిన బాపనపల్లి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి కనిగిరికి చెందిన పైడిమర్రి ఫణిబాబు వద్ద రూ.5 లక్షలు అప్పు తీసుకుని దాని చెల్లింపునకు గాను చెక్‌ను ఇచ్చాడు. అది బ్యాంక్‌లో బౌన్స్ అయ్యింది. 8 సంవత్సరాల విచారణ తరువాత ఈ కేసుపై బుధవారం కనిగిరి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కె భరత్ చంద్ర తీర్పు ఇచ్చారు. నిందితుడికి సంవత్సరం జైలు శిక్ష, రూ.5 లక్షల పరిహారం చెల్లించేలా తీర్పు వెలువరించారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విద్యుత్ షాక్‌తో ఓ గేదె మృతిచెందింది. ఈ ఘటన మండల పరిధిలోని గంగుపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. గుర్రపుశాల నాగేశ్వరరావుకు చెందిన గేదెకు ట్రాన్స్‌ఫార్మర్ నుంచి భూమిలోకి పెట్టిన ఎర్త్ తీగలకు తగలడంతో విద్యుత్ షాక్‌తో గురై అక్కడికక్కడే మృతిచెందింది. దీని విలువ రూ.80 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

మాట్లాడుతున్న సిఇఓ జె మోహనరావు

21 నుంచి ఇంటింటి ఓట్ల సర్వే

ప్రజాశక్తి-భట్టిప్రోలు

నియోజకవర్గంలో ఈ నెల 21 నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు బిఎల్ఓలు ఇంటింటికీ తిరిగి ఓట్ల పరిశీలన చేపట్టాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పి సిఇఓ జె మోహనరావు సూచించారు. నియోజకవర్గ కేంద్రం వేమూరులో బుధవారం ఐదు మండలాల అధికారులు, బిఎల్ఓలకు సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల పరిశీలనలో పేరు మార్పులు, చేర్పులు, బూత్‌లో కుటుంబం మొత్తం నమోదు అయ్యే విధంగా బూత్ స్థాయి అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేస్తారని అన్నారు. ఓటర్లు అందుబాటులో ఉండి బిఎల్ఓలకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు తహశీల్దార్ ఎంఎల్ శ్రావణ్ కుమార్, భట్టిప్రోలు తహసీల్దార్ డి వెంకటేశ్వరరావు, కొల్లూరు తహశీల్దారు శ్రీనివాసరావు, చుండూరు, అమృతలూరు మండలాల తహశీల్దార్లు, అన్ని మండలాల విఆర్ఓ లు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

వాటర్ బబుల్స్ బహూకరిస్తున్న తిరుపతిరావు

వాటర్ బబుల్స్ అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని పాటిమీదపాలెం ఎంపిపి పాఠశాల విద్యార్థులకు వాటర్ బబుల్స్‌ను ఇంజనీర్ చీదర్ల తిరుపతిరావు బహూకరించారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె శిలార్, ఉపాధ్యాయులు ఎస్ విజయసంజీవి, ఎం విజయలక్ష్మి, వాకా కవిత కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఎంతగానో బబుల్స్ ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో బిళ్ల అంజమ్మ, సిహెచ్ అరుణ, ఏపి గోవిందమ్మ, మైనంపాడు డైట్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-రేపల్లె

పట్టణంలోని టిడ్కో గృహాల నిర్మాణ పనులను ప్రారంభించి సత్వరం పూర్తిచేసి లబ్ధిదారులకు గృహాలను పంపిణీ చేయాలని సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిలిచి పోయిన టిడ్కో గృహాల నిర్మాణ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ విజయ సారథికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడ్కో లబ్ధిదారులు డి సాంబశివరావు, ఎం పార్వతి, కష్ణవేణీ, దాసరి రమణ, నాగేశ్వరమ్మ, శ్రీరాములు, డి. లలిత, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సంక్షోభంలో పంచాయతీలు

(మొదటిపేజీ తరువాయి)

ఇతర అవసరాలకు వాడుకున్నారు. దీంతో చాలా పంచాయతీల్లో నిధుల్లేకుండా పోయాయి. సర్పంచులు పలు రూపాల్లో ఆందోళనలు చేస్తున్నారు. కలెక్టరేట్ వద్ద ధర్నాలు కూడా చేశారు. అయినా రాష్ట్రప్రభుత్వం నుంచి నిధులు రాలేదు. సర్పంచులు ఇలా ఆందోళనలు కొనసాగుతున్న తరుణంలోనే గతేడాది సెప్టెంబరులో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.45 కోట్లు వచ్చాయి. సర్పంచుల ఆవేదనను ఏమాత్రం పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం వీటికి కూడా ఎసరుపెట్టింది. అప్పటికే తాగునీటి పథకాలు, పంచాయతీల్లో కరెంటు బిల్లులు కోట్లలో పెండింగులో ఉన్నాయి. విద్యుత్‌శాఖ అధికారుల నుంచి స్థానిక సంస్థలకు నోటీసులు ఇప్పించారు. జిల్లాపరిషత్‌కూ ఇచ్చారు. కరెంటు బిల్లుల కోసం ఒత్తిళ్లు పెరిగాయి. దీన్ని అసరాగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధలను కరెంటు బిల్లుల కోసం రూ.28 కోట్లు తీసుకుంది. వీటితో పాటు పంచాయతీల్లో కొత్తగా పెట్టిన క్రాప్‌మిత్రలకు కూడా ఈ నిధుల నుంచే వేతనాలు ఇవ్వాలని ఒత్తిడి చేశారు. రాష్ట్రప్రభుత్వమే వీరికి వేతనాలు ఇవ్వాల్సి ఉండగా ఆ పని చేయలేదు. వేతనాల కోసం మరో రూ.3 కోట్లు కేటాయించారు. దీంతో పంచాయతీల ఖాతాల్లో నిధుల్లేవు. ప్రభుత్వం లాగేసుకున్న వాటిని ఇవ్వలేదు. చేసిన పనులకు కోట్లలో బిల్లులు పెండింగులో ఉన్నాయి. గ్రామాల్లో ఇంటి పన్నుల రూపంలో వసూలు చేసిన రూ.70 కోట్లకుపైగా నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వమే లాగేసుకుంది. కొందరు సర్పంచులు బిల్లుల కోసం కోర్టులను ఆశ్రయిస్తున్నారు. తాళ్లూరు మండలం విఠలాపురంలో బిల్లుల వ్యవహారంలో ఇదే జరిగింది. ఇలా పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. అసలే రోగాల కాలం కావడంతో పారిశుధ్య పనులు కూడా చేపట్టలేని పరిస్థితి పంచాయతీల్లో ఉంది. పంచాయతీలకు విధులు, నిధుల కేటాయింపుపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పంచాయతీలపై దృష్టి సారించాలి.

తహశీల్దార్ కార్యాలయం వద్ద సూర్యలంక బాధితులు

పేదల గుడిసెలు తొలగించడం అన్యాయం

ప్రజాశక్తి-బాపట్ల

సూర్యలంకలో నిరుపేదల గుడిసెలు తొలగించడం అన్యాయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టి కృష్ణమోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యలంక బీచ్ వద్ద పాతికేళ్లుగా కూలినాలి చేసుకుని జీవించే నిరుపేదల పూరిగుడిసెలను మంగళవారం రాత్రి అక్కడ పేదలకు సమాచారం లేకుండానే రాత్రికి రాత్రే అధికారులు వైసిపి నాయకులు పూరి గుడిసెలను తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. గూడు కోల్పోయిన తమకు ఆశ్రయం కల్పించాలని కోరుతూ బుధవారం బాధితులతో బాపట్ల తహశీల్దార్ చిన్నం సుధారాణిని ఆశ్రయించారు. సూర్యలంకను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అక్కడ నివాసాలను తొలగించాల్సి వచ్చిందని ఆమె వివరణ ఇచ్చారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపకుండా పూరి గుడిసెలను తొలగించడం పట్ల బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ నిరాశ్రయులైన వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపాలని డిమాండ్ చేశారు. సూర్యలంక గుడిసెలు కోల్పోయిన బాధ్యత కుటుంబాలకు తక్షణమే పునరావాసం కల్పించాలని అన్నారు. వెంటనే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బాపట్ల వ్యవసాయ కార్మిక సంఘం ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు పి కోటయ్య, దళిత మహిళా సంఘం నాయకురాలు దాసరి లక్ష్మి, బిఎస్పీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు, కెవిపిఎస్ నాయకులు కే శరత్ ఉన్నారు.

పబ్లిక్ నోటీసు

[illegible]

శిఖాకొల్లి రమేష్, [illegible] 99491 30259

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం:182/2021

బూసిరాజు శ్రీను అలియాస్ బూచిరాజు శ్రీను ... వాది

వర్సెస్

గెల్లి శేషిరెడ్డి ... ప్రతివాది

టు,
గెల్లి శేషిరెడ్డి, వయసు 52 సంవత్సరాలు,
తండ్రి చిర్రయ్య, బుచ్చనపాలెం గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబరు వాది దావా ప్రాంసరీ నోట్ల పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేదీ:14-07- 2023 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం 10:30 ని.లకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేనియెడల మీ పరోక్షమందు దావా తీర్మానం చేయుదరని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ : 14-07-2023
పొదిలి
తేది : 12-07-2023

ఇట్లు
ముల్లా ఖాదర్‌వలి,
వాది తరుపు అడ్వకేట్, పొదిలి,
ప్రకాశం జిల్లా.
సెల్ :9704764886.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE,
Arbitration Claim Petition No.42 / 2022
M/s. Shri Ram Chits (P) Limited,
Ongole I Branch ... Disputant
Vs
Chatla Anupama
& Others ... Opponents

Notice

To,
Opp 2).**Indupalli Nithya Hitha Prakash**, S/o. **Rajeswara Rao**, Hindu, Age : 47 years,Working as Deputy Superintendent of Jails, I.D.No.1158788, Dist Jail, Ongole.
Opp-3).**Turala Apparao**, S/o. Veera Swamy, Hindu,Age : 45 years, Working as Deputy Jailor, I.D.No.080/149, Dist Jail, Ongole.

Whereas the above named disputant has instituted a claim for Recovery of Rs. 7,82,757/- (Rupees Seven lakhs eighty two thousand seven hundred and fifty seven only) against you, you are hereby Summoned to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 25-07-2023 at O/o Deputy Registrar Of Chits, Ongole, 10.30 A.M in the forenoon, to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS, ONGOLE, PRAKASAM DIST.

ఆశా వర్కర్ల సమస్యలపై 18న ధర్నా

ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి

ప్రజాశక్తి-బాపట్ల

రాష్ట్రవ్యాప్త ఆశ వర్కర్ల సమస్యలపై ఈ నెల 18న డిఎంహెచ్ఓ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి ధనలక్ష్మి పిలుపునిచ్చారు. సీఐటీయూ బాపట్ల జిల్లా కార్యాలయంలో జరిగిన ఆశా వర్కర్ల జిల్లా సమావేశంలో ధనలక్ష్మి మాట్లాడారు. ఆశా వర్కర్లపై పెరుగుతున్న పని ఒత్తిడి తగ్గించాలన్నారు. నాణ్యమైన 4జి ఫోన్లు అందజేయాలన్నారు. ఆన్‌లైన్‌లో చేసే సేవలకు మినహాయింపు కల్పించాల న్నారు. ఆరోగ్య శాఖతో సంబంధంలేని పనులు చేయించరాదన్నారు. వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలి. ఆశా సమస్యలు పరిష్కారం చేయలేని నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జూలై 18న డీఎంహెచ్ఓ

మాట్లాడుతున్న యూనియన్ అధ్యక్షురాలు ధనలక్ష్మి

కార్యాలయాల వద్ద జరిగే ధర్నాకు తరలిరావాలని వర్కర్లను కోరారు. సమావేశంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు పని భారం పెరుగుతోందని అన్నారు. చాలాచోట్ల అధికారులు ఆశావర్కర్లకు సంబంధం లేని ఇతర పనులు కేటాయిస్తూ తీవ్రమైన ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. సెలవులు ఇవ్వకపోవడంతో అనారోగ్యాల బారిన పడుతున్నారని చెప్పారు. ప్రతిరోజూ పిహెచ్‌సికి రావాలని చాలాచోట్ల ఫోన్లు చేస్తున్నారు. టిఎ, డిఏలు కూడా ఇవ్వటం లేదు. సబ్ సెంటర్లను శుభ్రం చేయించడం, సొంత ఖర్చులు వెచ్చించి రికార్డులు ఆశ వర్కర్ల ద్వారా సమకూర్చుకోవడంలాంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వరమ్మ, రజినికుమారి, ఆశా జోతి, ఎస్ సలిమా, వై వరలక్ష్మి, బుజ్జి, ఎం రజని కుమారి, ఏ వెంకాయమ్మ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న సజ్జా వెంకటేశ్వర్లు, అనుచరులు

టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వేటపాలెం

వేటపాలెం మండలం దేశాయిపేట సాయినగర్‌కు చెందిన టిడిపి కార్యకర్త బొడ్డు నాగమల్లేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న లోకేష్ యువగళం పాదయాత్ర కమిటీ ఆదేశాల మేరకు చీరాల టిడిపి నాయకులు సజ్జా వెంకటేశ్వరరావు పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని మృతుని కూతురు ఉమాదేవికి తన అనుచరుల ద్వారా అందజేశారు. నాగమల్లేశ్వరరావు భార్య అనురాధ కొన్నేళ్ల క్రితం మృతి చెందారు. తల్లి తండ్రి ఇద్దరు మృతి చెందడంతో ఉమా దేవి నిస్సహాయ స్థితిలో ఉన్నారు. డిప్లమా పూర్తి చేసినప్పటికీ ఆర్థిక ఇబ్బంది కారణంగా సర్టిఫికెట్లు తీసుకోలేకపోయారు. సర్టిఫికెట్ తీసుకునేందుకు, ఉద్యోగ ప్రయత్నాలకు ఆర్థిక అవసరం ఉండటంతో ఆమెను ఆదుకునేందుకు పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాగాబత్తిన పోతురాజు, గుత్తి శివయ్య, బుద్ది దుర్గ, విజయ, సజ్జా రవి, బుద్ది బసవచారి, సజ్జా కోటి, పోలయ్య పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం: గొట్టిపాటి

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గంలో పయనిస్తూ అహింసను విడనాడిన రోజు క్రీస్తు బోధనలకు సార్ధకత చేరుతుందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెలమవారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన హెూరేబు ప్రార్ధన మందిర ప్రతిష్టారాధన కార్యక్రమానికి గొట్టిపాటి ముఖ్యఅతిథిగా హాజరై నూతన మందిరాన్ని ప్రారంభించి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక క్రైస్తవ మతపెద్దలు గొట్టిపాటిని ఘనంగా సన్మానించారు.

అన్న క్యాంటీన్లో అన్నం వడ్డిస్తున్న నరేంద్రవర్మ

350 మంది పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో బాపట్ల టిడిపి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ అపూర్వ స్పందన లభిస్తోంది. తాజాగా బుధవారం 255వ రోజు జమ్ములపాలెం గ్రామానికి చెందిన కరణం నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు యజ్ఞేశ్వరరావు-సునీత సహకారంతో 350 మంది పేదలకు అన్న వితరణ చేశారు. పేదల ఆకలితీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములై సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్రవర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

ఫెయిలైన విద్యార్థులకు అవకాశం

ప్రజాశక్తి-వేటపాలెం: పదో తరగతి తప్పిన విద్యార్థులకు మరో అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి, మండల ప్రత్యేకాధికారి జె రాజదెబోరా తెలిపారు. మండల పరిధిలోని పందిళ్లపల్లి ఉన్నత పాఠశాలను బుధవారం ఆమె పరిశీలించారు. గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులకు ఈ ఏడాది రెగ్యులర్ విద్యార్థులుగా పాఠశాలల్లో చేరవచ్చునన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు విద్యార్థులను గత ఏడాది పరీక్షల్లో తప్పిన విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. ముందుగా ఆమె పుల్లరిపాలెం గ్రామ పంచాయతీలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని సంక్షేమ పథకాల గురించి వివరించారు. రాజదెబోరా వెంట ఇఒఆర్‌డి సజ్జా శ్రీలక్ష్మి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాలరావు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సిసి విద్యార్థులంటేనే 'క్రమశిక్షణ'

కమాండింగ్ అధికారి కల్నల్ సునీల్ గౌతమ్

ప్రజాశక్తి-చీరాల

మాట్లాడుతున్న కల్నల్ సునీల్ గౌతం

ఎన్‌సిసిలో శిక్షణ తీసుకున్న విద్యార్థులు క్రమశిక్షణతో పాటు ఆత్మ స్థైర్యం కలిగి ఉంటారని 23వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సునీల్ గౌతమ్ అన్నారు. వీఆర్ఎస్, వైఆర్ఎన్ కళాశాలలో మంగళవారం సంయుక్త వార్షిక శిక్షణ శిబిరంలో భాగంగా సమావేశం జరుగనుంది. ఇందులో భాగంగా బుధవారం కళాశాల ఆడిటోరియంలో క్యాంప్ ఓపెనింగ్ అడ్రస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా కమాండింగ్ అధికారి కల్నల్ సునీల్ గౌతమ్‌తో పాటు గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. శిబిరంలో నేర్పించే అంశాలను శ్రద్ధగా విని వాటిని పాటించాలని సూచించారు. అనంతరం క్యాడెట్ ఫైరింగ్, మ్యాప్ రీడింగ్, డ్రిల్, టెంటె పిట్చింగ్ తదితర అంశాల గురించి తెలియజేశారు. శిబిరంలో నేర్పించే అంశాలు, క్యాంప్ నిర్వాహణ, క్యాడెట్ల ప్రవర్తనపై పలు సూచనలు చేశారు. ఈ నెల 20వ తేదీ వరకు ఈ శిబిరం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ ముకుందన్, అంజిరెడ్డి, బి. బాపయ్యశెట్టి, సురేష్ కుమార్, ఏఎన్‌వోలు పి సురేష్, శ్రీమన్నారాయణ, శ్రీనివాసరావు, గోపి, సురేష్, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాల పరిధిలోని వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి ఎన్సీసీ క్యాడెట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కరణం వెంకటేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు కత్తుల దుర్గారావు

శ్మశాన వాటికను అభివృద్ధి చేయండి

కరణం వెంకటేష్‌కు సంచార జాతుల సంఘం వినతి

ప్రజాశక్తి-చీరాల

మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీలో ఉన్న శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని సంచార జాతుల సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల దుర్గారావు వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబును జగనన్న సురక్ష కార్యక్రమంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సంచార జాతుల కుటుంబాలు అన్నీ శ్మశాన వాటిక చుట్టూరే ఉన్నాయని, నిత్యం అక్కడ మృతదేహాలను కాల్చడం, పూడ్చడం అన్నీ కనిపిస్తూ ఉంటాయని, చిన్న పిల్లలు వాటిని చూసి భయభ్రాంతులకు గురై అనారోగ్యపాలవుతున్నారని అన్నారు. శ్మశాన వాటిక నుంచి వచ్చే దుర్వాసనతో ఆ ప్రాంతంలో నివసించేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. కావున ప్రభుత్వ అధికారుల దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లి శ్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేసి, దహన సంస్కారాలు నిర్వహించుకునేందుకు షెడ్లు, మౌలిక వసతులను కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి శ్మశాన వాటిక అభివృద్ధికి శాశ్వత పరిష్కారం చూపిస్తానని రామకృష్ణాపురం పంచాయతీ వాసులకు హామీ ఇచ్చారు.

పేదల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు

ప్రజాశక్తి-రేపల్లె

రాష్ట్ర ప్రభుత్వం పేదప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. మండలంలోని విశ్వేశ్వరం గ్రామంలో రూ.2.36 కోట్లతో నిర్మించిన పీహెచ్‌సీ భవన సముదాయాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యం బాగలేక చికిత్సలు పొందలేని పేదలకు వైద్యానికై ఆరోగ్యశ్రీ పథకాన్ని నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశ పెట్టారని, ఆయన బాటలోనే ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని అభివృద్ధి చేసి పేదలకు మరింత చేరువచేశారని అన్నారు. రూ.1,000 దాటి చికిత్సలు చేయించుకునే అనేక వ్యాధులు ఆరోగ్యశ్రీ పథకం వర్తించేలా పథకాన్ని విస్తరింపజేశారన్నారు. ప్రజారోగ్యం కోసం నిరంతరం శ్రమించే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి

పీహెచ్‌సీ భవనాన్ని ప్రారంభిస్తున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు

ప్రజలు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి విజయమ్మ, వైసీపీ రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, జడ్పీటీసీ బొర్రా లక్ష్మీ శ్రీనివాసరావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మండలి అంజయ్య, సర్పంచ్ కే శివనాగమల్లేశ్వరరావు, ఎంపీటీసీ మేడికొండ సుధాకర చంద్రహాసరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతలో ఎన్ఎస్ఎస్ ముందుండాలి

ప్రజాశక్తి-చీరాల

సామాజిక బాధ్యతలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ముందుండాలని ఎన్ఎస్ఎస్ జిల్లా అధికారి డాక్టర్ ఎం హర్షప్రీతం దేవ్ కుమార్ అన్నారు. ఎన్ఎస్ఎస్ ఓరియంటేషన్ ప్రోగ్రాం స్థానిక వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎం హర్షప్రీతం దేవ్ కుమార్ హాజరై మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, కమ్యూనిటీ హెల్త్ టివి హెచ్ఐవి క్యాన్సర్ వంటి వ్యాధుల గురించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామీణ అభివృద్ధి, పేదరిక నిర్మూలన లోను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిత్యం గ్రామాలలో అనుసంధానం కలిగి ఉంటూ వారికి అవగాహన కల్పించాలని అన్నారు.

ముస్లిములకు పథకాల ఘనత టిడిపిదే: ఏలూరి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ముస్లిం మైనారిటీలకు అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం ఇసుకదర్శిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో పర్చూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ నూతన కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా యద్దనపూడికి చెందిన షేక్ రసూల్, ప్రధాన కార్యదర్శిగా పర్చూరుకు చెందిన రియాజ్ బాషా, ఉపాధ్యక్షులుగా పఠాన్ ఖాదర్ వలి (మార్టూరు), షేక్ హుస్సేన్ భాషా (చిన్నగంజాం), షేక్ మహబూబ్ బాషా (కారంచేడు), అధికార ప్రతినిధులుగా, షేక్ మస్తాన్‌వలి (ఇంకొల్లు), షేక్ కాలేషావలి పర్చూరు నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నూతన కమిటీని ఆమోదించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ ముస్లిం సమస్యల పరిష్కారానికి, అభ్యున్నతికి నూతన

రసూల్, రియాజ్ బాషా

కమిటీ కృషి చేయాలని అన్నారు. అందరినీ సమన్వయ పరుచుకుంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఏలూరి పిలుపునిచ్చారు. పర్చూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ అబ్దుల్ రజాక్ అభినందించారు. కార్యక్రమంలో పర్చూరు, మార్టూరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులను అరికట్టాలి

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-సింగరాయకొండ

జర్నలిస్టులపై దాడులను అరికట్టాని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌వి.బ్రహ్మం, గొట్టిపాటి నాగేశ్వరరావు కోరారు. జర్నలిస్టులపై దాడులు, సోషల్ మీడియాలో మీడియాపై దుష్ప్రచారాన్ని ఖండిస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా రంగంలో జరిగినవి, చెప్పినవి రాస్తారు తప్ప మిగతా ఏమి ఉండవని తెలిపారు. వ్యక్తిగతంగా తమకెవరూ బంధువులు కాదన్నారు. మీడియాపై దుష్ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. కొండపి నియోజకవర్గంలో గత కొంతకాలంగా జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నట్లు తెలిపారు. అధికార పార్టీ నాయకులు విలేకరులపై దురుసుగా ప్రవర్తించటమే కాక తమ కార్యకర్తలతో సోషల్ మీడియాలో మీడియా సంస్థల పేర్లతో అసభ్యకర పోస్టులు పెట్టించి ఆపై వారిని దాడులకు ప్రేరేపించటం దారుణమన్నారు. తొలుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ధర్నాకు జిల్లా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరికూటి అశోక్‌బాబు పద్ధతి మార్చుకోవాలన్నారు. రాజకీయ నాయకులు నలుగురికి ఆదర్శంగా నిలవాలన్నారు. నలుగురిని బెదిరించి, నలుగురిపై దాడులు చేయిస్తే అది నాయకత్వం అనిపించుకోదని హితవు పలికారు. మరో సారి జర్నలిస్టులపై ఇలాంటి చర్యలకు పాల్పడితే జిల్లా జర్నలిస్టులంతా ఏకమై తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అనంతరం సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్‌ఐ టి.శ్రీరామ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జర్నలిస్టులు, కొండపి, కందుకూరు నియోజకవర్గం జర్నలిస్టులు, సిపిఐ నాయకులు కె.వీరారెడ్డి, అంబేద్కర్ పీపుల్స్ జేఏసీ జాతీయ అధ్యక్షుడు అంబటి కొండలరావు, ఎంఆర్‌పిఎస్ నాయకులు రావినూతల కోటి, యువ నేస్తం ఫౌండేషన్ చైర్మన్ అంకెపల్లి బంగారుబాబు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న జర్నలిస్టులు

15,16 తేదీల్లో...

సిపిఎం రాజకీయ శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-మార్కాపురం

సిపిఎం ప్రకాశం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు మార్కాపురం పట్టణంలో ఈ నెల 15,16 తేదీల్లో జరుగనున్నాయి. ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా స్థాయిలో నిర్వహించే శిక్షణ తరగతుల జయప్రదంలో భాగంగా స్థానిక కార్యాలయంలో ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ ఈ శిక్షణా తరగ తులకు జిల్లా నలుమూల నుంచి 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. తరగతులు బోధించేందుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దడాల సుబ్బారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు వై.సిద్ధయ్య హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ తరగతుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను నిర్ణయించ నున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య మతతత్వ ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు కామన్ సివిల్ కోడ్ లాంటి చట్టాలను తెరమీదకు తెస్తున్నాయని ఆరోపించారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ, మండల కార్యదర్శులు డి సోమయ్య, గుమ్మా బాలనాగయ్య, జిల్లా కమిటీ సభ్యులు డికెఎం.రఫీ, పి.రూబెన్, జవ్వాజి రాజు, ఎస్‌కె.నన్నేసా, వై.సురేష్ కుమార్, జి. శారా, నాగరాజు, ఆర్. తిరుపతయ్య, ఏడుకొండలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్

భూసమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండల పరిధిలోని హాజీపురం, మిట్టపాలెం, ముప్పళ్లపాడు, మహమ్మదాపురం, దాసళ్లపల్లి, గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కనిగిరి ఆర్‌డిఓ వి.అజయ్‌కుమార్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హాజీపురం, మిట్టపాలెం, ఉమ్మడి రెవెన్యూ పరిధిలో 54 మంది స్థానికేతర్ల పేరుతో 211 ఎకరాలు ప్రభుత్వ భూమికి బినామీ పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. అయితే ఆ భూములను కొందరు ఆక్రమించి సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ విషయం గురించి పలుసార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బినామీ పట్టాలు రద్దుచేసి పేదలకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. ముప్పలపాడు గ్రామ సర్వేనెంబర్ 10లో దళితుల శ్మశాన వాటిక అన్యాక్రాంతం అవుతున్నట్లు తెలిపారు. శ్మశాన వాటిక భూమిని సర్వే చేసి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. మహమదాపురం గ్రామంలో ఆసైన్ భూములు ఉన్నట్లు తెలిపారు. వాటిని పేదలకు పంచాలన్నారు. వేములపాడు మహమ్మదాపురం, లింగంగుంట్ల గ్రామాల్లో భూమిలేని పేదలకు వ్యవసాయ భూములు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు గూడూరు కొండయ్య, సొరకాయల ఏసేపు, అంబాబత్తిని వెంకట్రావు, శ్రీకృష్ణుడు, గురుకృష్ణ పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

యువగళం పాదయాత్రలో రమేష్

ప్రజాశక్తి-కొండపి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో కొండపి మండలం మిట్టపాలెం గ్రామానికి చెందిన ఐనంపూడి రమేష్ పాల్గొని లోకేష్‌తో కలిసి 2000 కిలోమీటర్లు నడిచారు. రమేష్ సివిల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్ చేసి శింగరాయకొండలోని ఎమర్జెన్సీ ఫ్లెట్ ల్యాండింగ్ ప్రాజెక్టులో డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ హోదా పనిచేశారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు రోడ్డు ప్రాజెక్టుల నిర్మాణంలో పాలుపంచుకున్నారు. తొలి నుంచి టిడిపిలో క్రియాశీలంకంగా ఉన్న రమేష్, నారా లోకేష్ యువగళం పాదయాత్రకు పిలుపునిచ్చిన నేపథ్యంలో తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. లోకేష్‌తో కలిసి 400 రోజులు 4వేల కిలోమీటర్లు పాదయాత్రలో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు. గత జనవరి 27న కుప్పంలో నారా లోకేష్‌లో పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ పాదయాత్ర ఉమ్మడి చిత్తూరు, కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలో పూర్తి చేసుకొని ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో దిగ్విజయంగా సాగుతోంది. ఇప్పటికే రెండు వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న పాదయాత్ర మరో కొన్ని రోజుల్లో ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలో ప్రవేశిస్తుంది. కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, యువ నాయకులు దామచర్ల సత్య ఆశీస్సులతో తాను పూర్తిస్థాయిలో ఈ పాదయాత్రలో పాల్గొన్నట్లు రమేష్ తెలిపారు. లోకేష్ పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్యస్పందన వస్తున్నట్లు రమేష్ తెలిపారు.

లోకేష్‌తో కలిసి పాదయాత్ర చేస్తున్న రమేష్

బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-పొదిలి

బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. క్షతగ్రాతులను ఆదుకుంటామని తెలిపారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మీశారద

ఆరోగ్యంపై అవగాహన ఉండాలి

చీమకుర్తి : యుక్త వయస్సులో విద్యార్థినులు తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బి.జవహర్ తెలిపారు. అంతర్జాతీయ మలాలా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జెవివి ఆధ్వర్యంలో బాలికా ఆరోగ్య విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జవహర్ మాట్లాడుతూ బాలికలు రక్తహీనత వల్ల అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ బి.లక్ష్మీశారద ,కొనకనమిట్ల ప్రభుత్వ వైద్యురాలు కె.సురేఖ మాట్లాడుతూ రక్తహీనత, రుతుసమస్యల పట్ల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం జెవివి ఆధ్వర్యంలో200 మంది విద్యార్థినులకు ఉచిత ఒపి కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్డుల ద్వారా జవహర్ నర్సింగ్ హోంలో డాక్టర్ శారద ఉచితంగా ఒపి సౌకర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో జెవివి డివిజన్ ప్రతినిధి చలువాది రమేష్,డివిజన్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు సుభాషిణి, అల్లూరి శ్రీనివాసరావు,డి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వినోద్

సంక్షేమ హాస్టళ్లకు నీటి సౌకర్యం కల్పించాలి

కనిగిరి : సంక్షేమ హాస్టళ్లలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్ కోరారు. కనిగిరి పట్టణంలోని సంక్షేమ హాస్టళ్లను ఎస్‌ఎఫ్ఐ బృందం బుధవారం పరిశీలించింది. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ కనిగిరిలో గ్రౌండ్ వాటర్ ఫ్లోరైడ్‌తో నిండి ఉందన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం మినరల్ వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ట్యాంకర్ల ద్వారా హాస్టళ్లను నీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్, శశాంత్, హేమంత్, వెంకటేశ్ పాల్గొన్నారు.

క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న సూర్యప్రకాశ్ రెడ్డి

క్షతగాత్రుడికి పెద్దిరెడ్డి పరామర్శ

పొదిలి : ఆర్‌టిసి బస్సు సాగర్ కెనాల్‌లో బోల్తా కొట్టిన ఘటనలో గాయపడిన క్షతగాత్రులు తర్వగా కోలుకోవాలని వైసిపి మార్కాపురం నియోజకవర్గ నాయకుడు పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి ఆకాంక్షించారు. ఒంగోలు కిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బుధవారం ఆయన పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అండగా ఉంటారన్నారు.

భవన నిర్మాణం పరిశీలన

ప్రజాశక్తి-పెద్దదోర్నాలటౌ

మండల కేంద్రమైన పెద్దదోర్నాలలో నిర్మిస్తున్న మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని పంచాయతీ రాజ్ ఇఇ రమేష్‌బాబు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సురేష్ ఆదేశాలతో కాంట్రాక్టర్ అల్లు ఆంజనేయరెడ్డి భవన నిర్మాణ పనులను శరవేగంగా చేస్తున్నట్లు తెలిపారు. తొందర్లోనే నిర్మాణాలను పూర్తి చేసుకొని భవనాన్ని ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఇఇ సుబ్బారెడ్డి, ఎఇఇ రవీంద్రారెడ్డి, వైస్ ఎంపిపి దర్శనం నాగయ్య, కాంట్రాక్టర్ అల్లు ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం రైల్వే స్టేషన్ రోడ్డులోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ)లో వివిధ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గానూ 2వ విడత ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ ఎం.నరేంద్రనాథ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్, సివిల్, డీజిల్ మెకానిక్, కోపా ట్రేడ్లలో సీట్ల కోసం ఈ నెల 30లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు 9553306631 సెల్ నంబరులో సంప్రదించాలన్నారు.

నివాళులర్పిస్తున్న జంకె వెంకట రెడ్డి

హరిప్రసాద్‌కు నివాళి

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణంలో పలువురికి చిరపరిచితులుగా గుర్తింపు పొందిన ఓబులు శెట్టి హరిప్రసాద్ చిరస్మరణీయులని పలువురు వక్తలు కొనియాడారు. ఓబులశెట్టి హరి ప్రసాద్ ప్రథమ వర్ధంతి బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, వైసిపి నాయకులు పెద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ సర్పంచి కాటూరి నారాయణ ప్రతాప్, యక్కలి శేషగిరిరావు, తూము బాలిరెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

పేదల సంక్షేమానికి కృషి

కొమరోలు : పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి, వైసిపి నాయకుడు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గుంతపల్లి గ్రామంలో నవరత్నాల పథకాలపై బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు రైతు భరోసా, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, అమ్మ ఒడి,జగనన్న విద్యా దీవెన, జగనన్న తోడు, వైఎస్ఆర్ ఆసరా పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, ముత్తుముల మల్లారెడ్డి, బాదరయ్య, బాషా, రంగారెడ్డి, వెంకట్ రెడ్డి, ఎం.వెంకట్రామిరెడ్డి, నారాయణ, రామకోటయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష : జేసీ

ప్రజాశక్తి- శింగరాయకొండ

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని శానంపూడి సచివాలయం వద్ద నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బుధవారం జేసీ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సచివాలయంలో ప్రజల పెండింగ్ పనులు సులువుగా అయిపోతాయని తెలిపారు. అనంతరం సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. బింగినపల్లి, శానంపూడి సచివాలయాల వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పాటికే 99 శాతం పథకాలు ప్రజలకు అందించినట్లు తెలిపారు. మిగిలిన ఒక్క శాతం పథకాలను జగనన్న సురక్ష ద్వారా అందించేందుకు ముఖ్యమంత్రి కషి చేస్తున్నారన్నారు. వాలంటీర్లపై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు సరికాదన్నారు. ఆయా కార్యక్రమంలో తహశీల్దారు సిహెచ్.ఉష, ఎంపిడిఒ షేక్ జమీఉల్లా, వైస్‌ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, సర్పంచులు బల్లెకూర బ్రహ్మయ్య, జెట్టి విజయలక్ష్మి పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల పౌర సేవలు లబ్ధిదారులు ఉచితంగా అందిస్తున్నట్లు మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తువ్వపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి అధికారుల బందం, గ్రామ వాలంటీర్లు వెళ్లి జగనన్న సురక్ష పథకం పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు గొర్లు డ్రిప్ పైపులు, పవర్ స్ప్రేర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, ఎంపిడిఒ ఎ.శ్రీనివాసుల మూర్తి, సర్పంచి చెరుకూరి సిలువ కుమారి, వైసిపి మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సచివాలయం మండల కన్వీనర్ సూరవరపు పెద్దవెంకటరెడ్డి, నాయకులు చెరుకూరి నారాయణ, జమ్మలమూడి ఇజ్రాయిల్, మందలపు శ్రీనివాసులు, కారుమూరి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. **మార్కాపురం :** మార్కాపురం - 12వ సచివాలయ పరిధిలోని 20, 21వ వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిసి కన్వీనర్ పత్తి రవిచంద్ర, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ షేక్ సలీం, 21వ వార్డు కౌన్సిలర్ షేక్ భాను, 12వ సచివాలయ కన్వీనర్ రఘుపతి శివ, 20వ వార్డు వైసిపి అధ్యక్షుడు రాము, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. మండల పరిధిలోని రాయవరం-2 సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కేసారపు భాగ్యమ్మ, ఎంపిపి పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, వైస్ ఎంపిపి దేవండ్ల లక్ష్మమ్మ, మండల స్పెషల్ ఆఫీసర్ నారాయణరెడ్డి, తహశీల్దారు శ్రీనివాసరెడ్డి, ఇఒపిఆర్‌డి రామ్మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బత్తుల అమర్‌నాథ్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **సిఎస్ పురం :** మండల పరిధిలోని అంబవరం, కొత్తపల్లి సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సర్టిపికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్‌పిటిసి మేకల శ్రీనివాస్, వైసిపి మండలం కన్వీనర్ బోనగిరి వెంకటయ్య, యూత్ అధ్యక్షుడు అటేలయ్య, సచివాలయం కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచి ముప్పాల శ్యామల,యుటిసి జిల్లా అధ్యక్షుడు మేకల తిరుపతయ్య, దుగ్గిరెడ్డి జయ, వెంకటేశ్వర్లు, పెరుగు సుబ్బరామయ్య, మండల కో ఆప్షన్ మెంబరు మాబు, గహ సారథులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **పిసిపల్లి :** మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి, ఇఒపిఆర్‌డి నాగమల్లీశ్వరి, వైసిపి మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ శీలం సుదర్శనం, ఎంపిపి అత్యాల జఫన్య, జడ్‌పిటిసి పెద్దిరెడ్డి, ఓకేరెడ్డి, యూత్ అధ్యక్షుడు మేకల మాల్యాద్రి, ఎంపిటిసిలు భూమిరెడ్డి కొండారెడ్డి, శాసం పేరమ్మ, నాయకులు పరుచూరి రమేష్, డబ్బుగొట్టు మహేష్‌నాగ్, సచివాలయ కన్వీనర్లు, గహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ తెలిపారు. మండల పరిధిలోని మొగుళ్లపల్లి, వీరభద్రాపురం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గతంలో ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే ప్రజలు అవస్థలు పడే వారని తెలిపారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను జగనన్న సురక్షతో సేవలు ఇంటి వద్దకే అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఒ సాయికుమార్, తహశీల్దారు రవీంద్రారెడ్డి, డిప్యూటీ తహశీల్దారు విజయభాస్కర్, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, ఎంపిటిసి మంగ్లీబాయి, నాయకులు నర్రెడ్డి వెంకటరెడ్డి, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ విజయ తెలిపారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

మండలంలోని పెద్దదోర్నాల, చిన్న దోర్నాల గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు వేణుగోపాల్, డిప్యూటీ తహశీల్దారు అరుణాదేవి, సూపరింటిండెంట్ ప్రసునాదేవి, ఎఒ జవహర్‌లాల్ నాయక్, పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు, వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, గుండారెడ్డి రమణారెడ్డి, అల్లు ఆంజనేయరెడ్డి, సచివాలయ కార్యదర్శి కృపాచారి పాల్గొన్నారు. **టంగుటూరు :** ప్రభుత్వ సేవలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ముంగిటికే అందిస్తున్నట్లు వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. మండలంలోని ఎం.నిడమలూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ చింతపల్లి హరిబాబు, ఎంపిడిఒ రత్నజ్యోతి, సర్పంచి పిడుగురాళ్ల వెంకట శేషమ్మ, పంచాయతీ కార్యదర్శి సుబ్బాయమ్మ, ఉప సర్పంచి కాకుమాని సుబ్బారావు, వైసిపి నాయకులు వాకా బాలకష్ణారెడ్డి, పిడుగురాళ్ల స్వామినాథ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **హనుమంతునిపాడు :** మండల కేంద్రమైన హనుమంతునిపాడు ఎంపిడిఒ జివి.కష్ణారావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కత్తి రాజారావు, ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, సచివాలయాల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** జగనన్న సురక్ష పథకం పేదలకు వరమని ఎంపిపి నలమలపు అంజమ్మ తెలిపారు. మండలంలోని మద్దిరాలపాడు, మాచవరం గ్రామాల్లో జగన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇంటివద్దకే సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జగనన్న సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి నలమలపు కష్ణారెడ్డి ,సర్పంచులు స్వర్ణ అనురాధ ,రమేష్ పాల్గొన్నారు. పిడిసిసి బ్యాంకు డైరెక్టరు పెనుపోతు రంగారావు , సచివాలయ కన్వీనరు ప్రసన్న ఆధ్వర్యంలో సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మాచవరం గ్రామంలో ఎఎంసి చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, మాజీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జగన్న సురక్ష నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచి ఇనగంటి సీతారావమ్మ, సొసైటీ చైర్మన్ రమణారెడ్డి , పి.శ్రీమన్నారాయణ, వైస్ సర్పంచి నాగేశ్వరరావు, ఉప్పుగుండూరు సొసైటీ చైర్మన్ శ్రీనివాసప్రసాదు, మాదాసు రాంబాబు, కొంజేటి సురేష్ బాబు, ఎంపిడిఒ జయమణి, ఇఒఆర్ డిబివివి.కుమారి పాల్గొన్నారు. **చీమకుర్తి :** మండల పరిధిలోని పల్లామల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైసిపి మంల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ రాఘవేంద్రరావు, సర్పంచి ఎం.తిరుపతమ్మ, వైసిపి మండల నాయకులు సూర్యచంద్రరావు, ఎంపిటిసి గండినాగమ్మ,పెద్దబ్బాయి ,రమేష్, రోశయ్య పాల్గొన్నారు. **సిఎస్ పురంరూరల్ :** సమస్యల పరిష్కారం కోసమంటూ సమావేశాలు నిర్వహిస్తారు. సమస్యలు చెబుతామంటే పట్టించుకోరు ఇక సమావేశాలు ఎవరికోసం అంటూ రేగులచెలక గ్రామానికి చెందిన ఎస్‌టిలు వాపోయారు. మండల పరిధిలోని రేగులచిలక సచివాల యం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెంకటేశ్వర్లు, జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు, సర్పంచులు ముత్యాల భారతి, భక్తుల కష్ణవేణి, వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన , మండల కో ఆప్షన్ మెంబర్ పఠాన్ మాబు, సింగిల్ విండో అధ్యక్షుడు పెరుగు సుబ్బరామయ్య, సచివాలయ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, దుగ్గిరెడ్డి జయారెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య యూత్ అధ్యక్షుడు అటేల్లయ్య, మండల ప్రత్యేక అధికారి విద్యాసాగర్, ఎంపిడిఒ ఈశ్వరమ్మ, డిటీ మధు తదితరులు పాల్గొన్నారు. **కొమరోలు :** మండల పరిధిలోని నల్లగుంట్ల గ్రామంలో సర్పంచి గుడిపాటి ప్రదీప్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నరసయ్య, ప్రసాద్ , సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **దర్శి :** మండల పరిధిలోని తూర్పువెంకటాపురం, తూర్పు వీరాయపాలెం గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. తూర్పు వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో డిటీ దేవప్రసాద్, సర్పంచి ఆరేటి శ్రీలక్ష్మి, ఎంపిటిసి బూదాల కలమ్మ, సీనియర్ అసిస్టెంట్లు నరసింహారావు, రామారావు, పంచా యతీ కార్యదర్శి దేవదానం, శ్రీనివాసరావు, సర్పంచి రామకృష్ణ, మాజీ సర్పంచి వెంకయ్య, విఆర్‌ఒ మీరాబి పాల్గొన్నారు. అదేవిధంగా తూర్పు వీరాయ పాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇఒఆర్‌డి శోభన్‌బాబు, డిటీ ఎ. రవిశంకర్, సర్పంచ్ జమ్ములమూడి దేవమ్మ, కార్యదర్శి ప్రసన్న, నాయకులు శ్రీనివాసరావు, హరిబాబు పాల్గొన్నారు. అదేవిధంగా తాళ్ళూరు మండలంలోని బొద్ది కూరపాడు, వెలుగువారిపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఇఒఆర్‌డి కెజిఎస్ రాజు, డిటీ ఇమ్మానియేలు, ఉపసర్పంచి ప్రసాద్‌రెడ్డి, తహశీల్దారు ప్రసాదరావు, సర్పంచి ముచ్చుమారి కోటేశ్వరమ్మ, బ్రహ్మారెడ్డి, ఓబులరెడ్డి పాల్గొన్నారు

సర్టిఫికెట్లు అందజేస్తున్న జేసీ శ్రీనివాసరావు

సురక్షను సద్వినియోగం చేసుకోండి: వైసిపి

ప్రజాశక్తి-వేటపాలెం

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని కొత్తపేట-3 సచివాలయంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గంటల వ్యవధిలోనే సేవా రుసుం లేకుండా అందిస్తున్న 11 రకాల ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేదన్నారు. అక్కడికక్కడే ప్రజలకు అవసరమైన పత్రాలను అందిస్తారన్నారు. కులధ్రువీకరణ పత్రం కోసం రోజులు పట్టేదని, ఇప్పుడు గంటల వ్యవధిలోనే ఇస్తున్నారన్నారు. వాలంటీర్లు, సచివాలయ గృహ సారథులు ఇంటింటికీ తిరిగి ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అధికారులు పనులు త్వరగా చేసి పెడతారన్నారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల ప్రత్యేకాధికారి రాజదెబోరా, ఫిషరీష్ ఏడి కృష్ణకిషోర్, ఎంపిడిఒ ఎంవిఎస్ శర్మ, డిప్యూటీ తహశీల్దార్ జి మహేశ్వరి, ఇఒఆర్‌డి సజ్జా శ్రీలక్ష్మి, ఏపిఎం బి శ్రీనివాసరావు, ఎపిఒ వి సుధారాణి, స్పెషల్ ఆఫీసర్, ఎఫ్‌డిఒ రాజ్‌కుమార్, సెక్రెటరీలు కొమ్మనబోయిన శివలీల, పర్వం పూర్ణకుమారి, నాయకులు పల్లపోలు శ్రీనివాసరావు, జంగిలి రామారావు పాల్గొన్నారు.

బల్లికురవ రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని శాప్ నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొణిదెన గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పలువురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందని నిరుపేదలు ఎవరైనా ఉంటే అలాంటివారిని గుర్తించి వారి సమస్యను సురక్ష కార్యక్రమం ద్వారా పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే దృఢ సంకల్పంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు గ్రామ వాలంటీర్లు ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా కనీవిని ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలు సృష్టించి వాటిని అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలన్నా, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు కావాలన్నా జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు, సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య, ఎంపిపి బడుగు శ్రీలక్ష్మి, గ్రామ సర్పంచి తన్నీరు లేపాక్షి విష్ణు, తహశీల్దార్ రవిబాబు, పంచాయతీ కార్యదర్శి సీతామహాలక్ష్మి, పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్విపి కుమారి సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు

పత్రాలు అందజేస్తున్న వైసిపి అద్దంకి ఇన్‌ఛార్జి బాచిన కృష్ణచైతన్య

రైతులతో మాట్లాడుతున్న ఏవో విజయబాబు

వరి సాగులో ఆధునిక పద్ధతులు అవసరం

ఏవో విజయబాబు

ప్రజాశక్తి-రేపల్లె

వరి సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలని వ్యవసాయ వ్యవసాయ శాఖ ఏడీ ఆర్ విజయబాబు రైతులకు సూచించారు. వెదజల్లడం, విత్తుకోవడం మూలంగా పెట్టుబడితో పాటు సమయం ఆదా అవుతుందని, దిగుబడులు పెరుగుతాయని అన్నారు. వరి నేరుగా విత్తుకునే పద్ధతులపై ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. వరి సాగులో సాంప్రదాయ పద్ధతుల మూలంగా ఎకరాకు రూ.8 నుంచి రూ.10 వేలు ఖర్చు అవుతుందని, పెట్టుబడి ఖర్చు తగ్గించుకునే పద్ధతులను రైతాంగం అవలంబించాలని చెప్పారు. రాబోయే తరాలు వరి నాట్లు వేసే అవకాశాలు లేవని, అందుకే వ్యవసాయం చేసే విధానాలు మారాలని అన్నారు. ఆధునిక పద్ధతులలో వరి సాగు మూలంగా కూలీల సమస్యను అధిగమించవచ్చని అన్నారు. అధిక పెట్టుబడితో పాటు విలువైన సమయం కూడా ఆదా అవుతుందని అన్నారు. ఈ సాగు మూలంగా ఎకరాకు 1 నుంచి 2 క్వింటాళ్ల దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. వానా కాలంలో పది రోజులు, యాసంగిలో 10 రోజుల ఆదా మూలంగా యాసంగి పంటను వడగండ్ల వాన, ఇతర గాలి వానల మూలంగా కాపాడుకోగలుగుతామని అన్నారు. ప్రకృతిని ఎలాగూ ఆపలేం కాబట్టి ఆధునిక పద్ధతులను అవలంబించడమే మంచిదని అన్నారు. సాంప్రదాయ పద్ధతిలో నారుమళ్లు పోసి నాట్లు వేయడానికి బదులు వెద సాగుపై తీరప్రాంత అన్నదాతలు మొగ్గుచూపుతున్నారని తెలిపారు.

ఆలయ భూములకు వేలం

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలంలోని చెరుకూరులో శ్రీ అగస్త్యేశ్వర, త్రివిక్రమస్వామి వార్ల ఆలయ మాన్యం భూములు 76.51 ఎకరాలకు కౌలు వేలం నిర్వహించారు. వేలం పాటలో భూములను రైతులు రూ.15.21 లక్షలకు పాడుకున్నారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది రూ.2.51 లక్షల ఆదాయం అధికంగా వచ్చినట్లు ఆలయ ఇఒ నాగయ్య తెలిపారు.

తీరప్రాంతంలో పోలీసుల మాక్ డ్రిల్

ప్రజాశక్తి-చీరాల

సముద్ర తీర భద్రతను పరీక్షించడానికి, ఉగ్రవాద దాడి జరిగినప్పుడు పోలీసుల సంసిద్ధతను అంచనా వేయడానికి కోస్టల్ గార్డ్, మెరైన్ పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా సాగర్ కవాత్ నిర్వహిస్తారని మెరైన్, గ్రామీణ సీఐలు కె శ్రీనివాసరావు, ఎ మల్లికార్జునరావు తెలిపారు. బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు రెండ్రోజుల పాటు ఈ సాగర్ కవాత్ సముద్రతీర ప్రాంతంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం చీరాల వాడరేవు సముద్రతీర ప్రాంతంలో మెరైన్ సీఐ కె శ్రీనివాసరావు, గ్రామీణ సీఐ మల్లికార్జునరావు, మెరైన్ ఎస్ఐ సుబ్బారావు, ఈపూరుపాలెం ఎస్ఐ జనార్దనావు సిబ్బందితో కలిసి సముద్రతీర ప్రాంతంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. అదేవిధంగా బస్టాండ్, రైల్వేస్టేషన్, లాడ్జీలలో విస్తతంగా సోదాలు చేశారు. ముఖ్యమైన ప్రదేశాల్లో పటిష్ఠ బందోబస్తును ఏర్పాటుచేసి వాహనాల తనిఖీలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెరైన్, పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ఉగ్రవాదులు వ్యవహరించే రెడ్ టీం జిల్లా తీర ప్రాంతంలో చొరబడడానికి ప్రయత్నిస్తే సమర్థవంతంగా వారిని అడ్డుకోవాలన్నారు. గురువారం కూడా ఈ సాగర్ కవాత్ ఉంటుందని పోలీస్ అధికారులు తెలిపారు.

రాష్ట్ర భవిష్యత్తుకు టిడిపి భరోసా: ముత్తుముల

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

వైసిపి పాలనలో గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి, అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానివ్వటం తెలుగుదేశంతోనే సాధ్యమని గిద్దలూరు టిడిపి ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం కొమ్మునూరు గ్రామంలో ఇల్లిల్లూ పర్యటించిన అశోక్‌రెడ్డి తెలుగుదేశం ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. మహాశక్తి ద్వారా ఆడబిడ్డ నిధి పథకం పేరుతో 18 నుంచి 59 సంవత్సరాలు ఉన్న మహిళలకు ప్రతి నెల 15 వందల రూపాయలు, తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది చదువుతున్నా ప్రతి ఒక్కరికి 15 వేల రూపాయలు, దీపం పథకం పేరుతో ఉచితంగా యేటా 3 గ్యాస్ సిలిండర్లు, అక్క చెల్లెమ్మలందరికీ ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను తెలుగుదేశం పార్టీ మహిళా సంక్షేమం కోసం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. తెలుగుదేశం మహిళా సంక్షేమ ప్రభుత్వం అని, రాబోయే ఎన్నికల్లో మహిళాలోకం తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలుస్తారని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు తెలుగుదేశంతోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బైలడుగు బాలయ్య యాదవ్, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మేనిఫెస్టో అంశాలు వివరిస్తున్న అశోక్ రెడ్డి

సేవలు ఓకే.. సమస్యలున్నాయి: జనసేన

ప్రజాశక్తి-రేపల్లె

వాలంటీర్లు సేవలందించారు.. అందుకు అభినందనీయం.. కానీ వారిలో కొందరి వలన సమస్యలు ఉన్నాయని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ అన్నారు. జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏలూరు సభలో కొందరు వాలంటీర్ల మరో కోణంలో ఉన్న లోపాలను బహిర్గతం చేశారని అన్నారు. కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికల మేరకు రాష్ట్రంలో 29,279 మంది మహిళలు మిస్ అయ్యారని చెప్పినప్పుడు అందుకుగల కారణాలను, పరిష్కార మార్గాలు వెలికి తీయాల్సిన ప్రభుత్వ పెద్దలు వాలంటీర్లను రెచ్చగొట్టి అప్రజాస్వామిక విధానంలో పవన్ కళ్యాణ్‌ను దుర్భాషలాడటాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు నెహ్రూ విగ్రహం సెంటర్‌లో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. హలో ఏపీ.. బైబై వైసిపి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మీడియాతో మాట్లాడుతూ వాలంటీర్లు కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించారని, అందుకు గర్వపడుతున్నట్లు చెప్పారు. ఇదే సమయంలో ప్రతి రోజూ ఇంటింటికి వచ్చి గోప్యంగా ఉండే ప్రజల డేటాను సేకరించడం ఎందుకని ప్రశ్నించారు. సమాచారం ఇవ్వకపోతే పథకాలు రావని బెదిరిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వాలంటీర్లు చేసిన అనేక అఘాయిత్యాలను వివరించారు. మైనర్ బాలికపై అత్యాచారం, ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులో వలంటీర్ ఉండటం, పేకాట క్లబ్‌లు, కోడి పందేలు నిర్వహించటం, ప్రభుత్వ పథకాలకు లంచాలు తీసుకోవటం, అనర్హులను ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేయటం ఇలా ఎన్నో పనులు చేస్తున్నారని ఆరోపించారు.

రైతు సంక్షేమమే టిడిపి లక్ష్యం

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అద్దంకి

రైతు సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రైతులందరూ పాడిపంటలతో, సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలన్నదే తమ పార్టీ ఆశయమని ఆయన అన్నారు. వెలమవారిపాలెంలో నూతన మందిరాన్ని ప్రారంభించడానికి హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ స్థానిక రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించిన వెలమవారిపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి కావడంతో సాగునీటి కష్టాలు తొలగి పంటలు సమృద్ధిగా పండించుకునే వెసులుబాటు కలిగిందని, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేసి మా కుటుంబాలలో వెలుగు నింపారంటూ రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ హయాంలో నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి కష్టాలను అధిగమించేందుకు వెలమవారిపాలెం ఎత్తిపోతల పథకానికి అంచనాలను సిద్ధం చేసి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే దాదాపు 7 కోట్ల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలో నేడు 11వందల ఎకరాలకు పైచిలుకు సాగునీరు అందడం ద్వారా దళిత, చిన్న సన్నకారు రైతులు పంటలు పండించి వారు ఆర్థికంగా ఎదిగే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. అద్దంకి మండలంలోని ఉప్పలపాడు ఎత్తిపోతల పథకం ఆయకట్టు కింద మైలవరం, ఉప్పలపాడు గ్రామాల వ్యవసాయం చేసే రైతులకు సుమారు దాదాపుగా 2,500 ఎకరాలకు సాగునీరు అందించే బృహత్తర ఆశయంతో టిడిపి వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చిందని, ఉప్పలపాడు లిఫ్ట్ నిర్మాణానికి టిడిపి హయాంలో 15 కోట్ల 56 లక్షల రూపాయలను మంజూరు చేయించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నిర్మాణానికి ఆసక్తి చూపకపోవడంతో పనులు ప్రారంభ దశలోనే ఆగిపోయాయని అన్నారు. వ్యవసాయ రంగానికి తెలుగుదేశం ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇచ్చిందని, రైతుల సంక్షేమానికి రైతు రుణమాఫీ, రైతు రథాలు, వ్యవసాయ పనిముట్లు, సోలార్ పంపు సెట్లు, రైతు క్షేత్రాలు, సబ్సిడీలు ఇచ్చి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేసిందని గుర్తు చేశారు. భారతదేశంలోనే మొట్టమొదటి నదుల అనుసంధాన కర్త, పట్టిసీమ నిర్మాణాన్ని చేపట్టి ఆగమేఘాల మీద పనులను ఉరుకులు పరుగులు పెట్టించిన రైతు పక్షపాతి. పంటకు గిట్టుబాటు కల్పించిన రైతు బాంధవుడు చంద్రబాబునాయుడు అని అన్నారు. రాబోయేది తెలుగుదేశం పార్టీయేనని, అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలోపే నిలిచిపోయిన పథకాల నిర్మాణం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే గొట్టిపాటి తెలిపారు.

రైతులతో మాట్లాడుతున్న శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్

పచ్చడి మెతుకులూ భారమే..

టమోటా, పచ్చిమిర్చి రూ.150కు చేరిన వైనం

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రస్తుతం రోజు రోజుకూ పెరుగుతున్న కూరగాయల ధరలతో సామాన్యుడి బతుకు మరింత భారంగా మారింది. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద గ్రామీణ కూలీలకు పచ్చడి మెతుకులు కూడా నోటికి అందని స్థితి ప్రస్తుతం నెలకొంది. టమోటా, పచ్చిమిర్చి ధరలు ఆకాశాన్నంటేశాయి. టమోటా కిలో రూ.150, పచ్చిమిర్చి 150కి చేరింది. మిగిలిన కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. వాటి ధరలు పరిశీలిస్తే.. బీరకాయ రూ.70, చామగడ్డ రూ.60, బంగాళదుంప రూ.50, వంకాయ రూ.50, క్యారెట్ రూ.80, దొండకాయ రూ.50, ఆకు కూర కట్ట (ఒకటికి) రూ.10 పలుకుతున్నాయి.

పాఠశాలల్లో డ్రాపవుట్స్ నిర్మూలనకు చర్యలు

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పాఠశాలల్లో డ్రాపవుట్స్ నిర్మూలనకు యుద్ధ ప్రాతిపదికన అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆదేశించారు. మండల విద్యాశాఖ అధికారులు, జూనియర్ కళాశాలల ప్రధానాచార్యులతో కలెక్టరేట్ నుంచి బుధవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లోని విద్యార్థుల వివరాలను స్టూడెంట్ ఇన్ఫో యాప్‌లో నిక్షిప్తం చేయాలని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలల్లోనూ డ్రాప్స్ నివారణకు అధికారులు సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. పదో తరగతిలోపు 2,676 మంది విద్యార్థులు డ్రాప్ అవుట్స్‌గా గుర్తించామన్నారు. విద్యార్థులంతా ఎక్కడు న్నారో, ఏం చేస్తున్నారోననే వివరాలను స్టూడెంట్ ఇన్ఫో యాప్ లో నిక్షిప్తం చేసే బాధ్యత జిల్లాలోని 252 మంది ప్రధానోపాధ్యాయులదేనన్నారు. బడి ఈడు పిల్లలను ఈనెల 14వ తేదీ లోగా పాఠశాలల్లో చేర్పించాలన్నారు. బల్లికురవ మండలంలో 368 మంది విద్యార్థులు బడి బయట ఉంటే విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఏం చేస్తున్నారని కలెక్టర్ నిలదీశారు. కర్లపాలెం మండలంలో 258 మంది, చీరాలలో 250 మంది, నగరంలో 192 మంది, కొల్లూరులో 177, నిజాంపట్నంలో 172, కారంచేడులో 168, చెరుకుపల్లిలో 154 మంది విద్యార్థులు బడి బయటనే ఉన్నారని, వారిని తక్షణమే పాఠశాలల్లో చేర్పించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి చైతన్యపరచాలన్నారు. జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల చేరికపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. ఇటీవల పదో తరగతి పరీక్షలలో 12,500 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. జిల్లాలోని 113 జూనియర్ కళాశాలలో 6,619 మంది మాత్రమే చేరారన్నారు. మిగిలిన వారంతా కళాశాలల్లో చేరలేదని, ఏం చేస్తున్నారని, ఏ ప్రాంతాలకు వలసలు వెళ్లారో గుర్తించి కారణాలను స్టూడెంట్ ఇన్ఫోలో నిక్షిప్తం చేయాలని సూచించారు. జిల్లా దాటి ఎంతమంది బయటకు వెళ్లారో గుర్తించి యాప్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లాలోని అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఇటీవల పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన 424 మంది విద్యార్థులను పున్ణనియామకంతో పాఠశాలలో చేర్పించామన్నారు. అలాంటి విద్యార్థులకు జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక పథకాలను తక్షణమే వర్తింపచేయాలన్నారు. బాపట్ల మండలంలో 230 మంది విద్యార్థులు పదో తరగతిలో ఫెయిల్ అయితే 168 మందిని పాఠశాలల్లో చేర్పించారని మిగిలిన వారిని తక్షణమే చేర్పించాలన్నారు. చీరాలలో 323 మంది ఉండగా, వేటపాలెంలో 162, రేపల్లెలో 145, కర్లపాలెంలో 105 మంది విద్యార్థులు ఉండడంపై ఆరాతీశారు. నాడు-నేడు పాఠశాలల అభివద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, ఇంటర్మీడియట్ బోర్డ్ డిఐఒ ఆంజనేయులు, జిల్లా విద్యాశాఖ అధికారి పీవీ రామారావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ఆర్టీసీ తరపున

రూ.5 లక్షల ఆర్థిక సాయం

- మృతుల కుటుంబాలను పరామర్శించిన ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు
- రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-పొదిలి

జిల్లాలోని దర్శిలో జరిగిన రోడ్డుప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఏడుగురి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారాన్ని ఆర్టీసీ తరఫున ఇవ్వనున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు తెలిపారు. బుధవారం ఆయన పొదిలికి వచ్చి.. మృతుల కుటుంబాలను పరామర్శించారు. షేక్ అబ్దుల్ అజీజ్ కుటుంబంలో ఆయనతో పాటు భార్య ఉమ్మే హాని, మనుమరాలు షేక్ సీమా ఈ ప్రమాదంలో మృతి చెందటంపై ఆయన తీవ్ర కలత చెందారు. ప్రమాదం నుండి బయటపడ్డ హిదయతుల్లాను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం నుంచి అందించే ఆర్థిక సాయంతో పాటు తమ సంస్థ నుంచి కూడా సహాయం చేయనన్నట్లు వివరించారు. అనంతరం ఎన్జీవో కాలనీలో మృతి చెందిన కుటుంబ సభ్యులను కలిశారు.

ఈ సందర్భంగా పెళ్లి కుమార్తె తండ్రి షేక్ సిరాజుద్దీన్ తాము ఆర్టీసీలో ప్రయాణం క్షేమంగా ఉంటుందని భావించి కుటుంబసభ్యుల కోరిక మేరకు ప్రత్యేకంగా మీ బస్సును అద్దెకు తీసుకున్నామన్నారు. బస్సు బయలుదేరినప్పటి నుంచి డ్రైవర్ దూకుడుగా వాహనం నడిపారని ఆరోపించారు. పెళ్లి కుమారుడి తండ్రి మహమ్మద్ మంజూర్ అహ్మద్ మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఈ శుభకార్యంలో తమ కుటుంబాలలో ఏడుగురు మృతి తీరని విషాదం నింపిందన్నారు. దీనిపై ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు వివరణ ఇచ్చారు. ప్రమాదం జరిగిన సందర్భంలో అందుకు కారణమైన కాంక్రీట్ దిమ్మెను డ్రైవర్ గమనించకపోవడం తమ తప్పిదంగా ఒప్పుకున్నారు. ప్రధానంగా ఆర్‌అండ్‌బి, ఇతర శాఖల సమన్వయం లోపంతోనే ఈ తప్పిదం జరిగినట్లు వివరించారు. ప్రమాదం జరిగిన తర్వాత ఇప్పుడు ఆర్ అండ్ బి, ఇతర అధికారులు దిమ్మెను తొలగించి ముందు ఉన్న జంగిల్ క్లియర్ చేసి పైప్ లైన్ కు రేడియం స్టిక్కర్లు అతికిస్తున్నారని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అనుకోకుండా జరిగిన ప్రమాదంలో చనిపోయిన వారిని తీసుకురాలేకపోయినా.. వారి కుటుంబాలు ఆర్థికంగా నిలబడేందుకు ప్రభుత్వ నష్టపరిహారంతో పాటు తమ సంస్థ తరఫున మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఆదాం సాహెబ్, పొదిలి ఇన్‌ఛార్జి డిపో మేనేజర్ శ్రీమన్నారాయణ, పొదిలి సిఐ, ఎస్ఐలు కె.వి రాఘవేంద్ర, కె మల్లికార్జున పాల్గొన్నారు.

కిమ్స్‌లో క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఆర్టీసీ ఎండీ

క్షతగాత్రులకు ఆర్టీసీ ఎండీ పరామర్శ

ఒంగోలు క్రైం: దర్శి సమీపంలోని ఎన్ఎస్‌పి కెనాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్‌లో మెరుగైన వైద్య చికిత్స పొందుతున్న షేక్ యసదన్, మూళ్ళ షబ్బీర్ మరియు షేక్ సలీమున్నీసాలను ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు, ఎస్పీ మల్లికగర్గ్ బుధవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసి, ప్రమాదం జరిగిన తీరును క్షతగాత్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటన చోటుచేసుకోవడం దురదష్టకరమని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని ఆందోళన చెందవద్దని, మనోధైర్యంతో ఉండాలని, వారికీ ధైర్యం నింపి, వీలైనంత త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఆసుపత్రిలోని డాక్టర్లు, యాజమాన్యంతో మాట్లాడి క్షతగాత్రులకు ట్రీట్మెంట్ మంచిగా అందించాలని సూచించారు. కార్యక్రమంలో డిఎస్‌బి డీఎస్పీ బి.మరియాదాసు, ఒంగోలు సబ్ డివిజన్ డిఎస్పీ నారాయణస్వామిరెడ్డి, కిమ్స్ హాస్పిటల్ ఎండీ అంకిరెడ్డి, ఒంగోలు తాలూకా సిఐ రాంబాబు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

రూ.25 లక్షల పరిహారమివ్వాలి

మృతుల కుటుంబాలకు సిపిఎం పరామర్శ

బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలను బుధవారం సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆయన వెంట సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రమేష్, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ హూ ఉన్నారు.

మాట్లాడుతున్న జెడి.శీలం

మతతత్వ బిజెపిని తరిమికొట్టాలి

కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం

ప్రజాశక్తి-బాపట్ల

దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు అభద్రతాభావం కల్పించి.. మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపిని తరిమికొట్టాలని మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు జెడి శీలం పేర్కొన్నారు. బుధవారం స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటుచేసిన మైనార్టీ సదస్సులో భాగంగా బాపట్ల జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు నేతత్వంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శీలం మాట్లాడారు. బిజెపి ద్వందవైఖరికి వ్యతిరేకంగా ప్రజల్లో స్పందన రావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలీ, రాష్ట్ర మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాదా పిర్ గాంధీ, రహమత్ ఆలి, జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు, మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ రాజేష్, పట్టణ అధ్యక్షుడు దొనేపుడి దేవరజ్, పిసిసి అధికార ప్రతినిధి వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వికలాంగుడి జీవనోపాధికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఒంగోలు

సూర్యశ్రీ దివ్యాంగుల చారి టబుల్ ట్రస్టు సెక్రెటరీ షేక్ సర్దార్ భాషా ఆధ్వర్యంలో వికలాంగుడు సవరం తిరుమల సుధాకర్‌కు జీవనోపాధికి ల్యాప్‌టాప్ మరియు ప్రింటర్ కొనుగోలుకు రూ.80 వేలు ఆర్థికసాయాన్ని సూర్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో ఏఎస్‌పి ఎం.ఎస్.ఎస్.అశోక్‌బాబు ద్వారా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివిన సుధాకర్‌కు బస్సు యాక్సిడెంట్లో కుడి కాలిపోయిందన్నారు. ఆయనకు కుటుంబ పోషణ జరగక.. ఆర్థిక ఇబ్బందుల్లో జీవనోపాధికి ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్‌బాషాను సంప్రదించగా ప్రవాస భారతీయులు మహేష్ తుమ్మల ఆర్థిక సహకారంతో 80 వేల రూపాయలు అందించి మానవత్వం చాటారన్నారు. దీని ద్వారా ల్యాప్‌టాప్, ప్రింటర్ కొనుగోలు చేసి సుధాకర్ జీవనోపాధి పొందాలని కోరారు. షేక్ సర్దార్ బాషా మాట్లాడుతూ నిజమైన పేదలు జీవనోపాధి పొందటానికి అవసరమైన ఆర్థిక సాయం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్‌పర్సన్ షేక్ షహనాజ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఏఎస్‌పి అశోక్‌బాబు